సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శనివారం | 25 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 94
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.ఏకాదశి సా.6.24, జ్యేష్ఠ పూర్తి, వర్జ్యం ఉ.11.25 నుంచి 1.08 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.03 వరకు

## అమ్మాయిలపై వివక్ష

# చూపొద్దు




6 లో

- అంతే కృతనిశ్చయంతో కేంద్ర ప్రభుత్వం ఉంది
- ఆడపిల్లల సాధికారతను కొనసాగించడానికి కంకణ బద్ధులం
- అవకాశాలను అందించడానికి మా ప్రభుత్వం నిబద్ధతగా ఉంది
- జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నరేంద్ర మోడీ ట్వీట్లు

ఆడపిల్లలకు సాధికారత కల్పించేందుకు మరియు ఆమెకు విస్తృత అవకాశాలను అందించడానికి మేము మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. అన్ని రంగాలలో ఆడపిల్లలు సాధించిన విజయాల పట్ల భారతదేశం గర్విస్తోంది. వారి విన్యాసాలు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ పోస్టు పెట్టారు ఆడపిల్లల సాధికారతకు దోహదపడిన విద్య, సాంకేతికత, నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ మొదలైన రంగాలపై మా ప్రభుత్వం దృష్టి సారించింది.

## వైసీపీకి సాయి రెడ్డి

# బై. బై..



7 లో

### ఇక నా భవిష్యత్తు వ్యవసాయమే

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన
- తనపై ఎలాంటి వత్తిడి లేదని వివరణ
- నేడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసే అవకాశం
- మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరు
- అదే బాటలో మరో ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి?
- త్వరలోనే పార్టీకి, పదవికి రాజీనామా చేసే యోచన
- అధినేత లండన్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంపీల నిర్ణయం
- ఊహించని షాక్‌తో పార్టీ శ్రేణులలో అయోమయం

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- ఒడిదుడుకుల్లో కొనసాగిన స్టాక్ మార్కెట్లు
- 329 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 113 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వండి

- నిర్మలా సీతారామన్‌తో భేటీ
- విశాఖ స్టీల్‌కు ప్రత్యేక ప్యాకేజీపై ధన్యవాదాలు
- పోలవరానికి మరిన్ని నిధులు ఇవ్వాలని వినతి
- విభజన చట్టంలో రావాల్సిన నిధులపై దృష్టి సారింపు
- రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన సీఎం



వివరాలు-2లో

## ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ల

# అభినందనలు



దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని భారీ పెట్టుబడులతో హైదరాబాద్ కు తిరిగివచ్చిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు అభినందించారు. ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్ సాగర్ రావు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి



3 లో

- అందుకోసం దాతలు ముందుకు రావాలి
- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆల య వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు.

## ఎస్పీ ఎక్కడ?

### కలెక్టర్, పోలీసులపై పొంగులేటి ఫైర్



3 లో

కరీంనగర్ పర్యటనలో పోలీసులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే తోసివేయ డంపై అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్‌పైన పొంగులేటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. ఎస్పీ ఎక్కడ అంటూ సీరియస్ అయ్యారు.

## కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి.. సంక్షేమం




- 7లక్షల కోట్లు అప్పు చేసి కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు
- మా పాలనలో తెలంగాణకు లక్షా 78 వేల కోట్ల పెట్టుబడులు
- కళ్లు ఉండి చూడలేని పార్టీ ప్రతిపక్షం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

వివరాలు-3లో

## అంతా ఇంతే!




కొట్టేసిన భూముల్లోనా అని అందరికీ అనుమానం

## కర్పూరీ ఠాకూర్ స్ఫూర్తితో

# బీసీలకు అధికారం

- కర్పూరి ఠాకూర్ బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు
- బీసీలను చైతన్యం చేసేందుకు సభలు, సమావేశాలు
- తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో అన్యాయం
- ఆధిపత్య కులాలు రాజకీయంగా ఎదుగుతున్నారు
- బీసీలు సైతం రాజకీయంగా ఎదగాలి
- రాజకీయ పదవుల్లో యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలి
- టి.చిరంజీవులు, చైర్మన్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్

భారత రత్న, బీహార్ మాజీ సిఎం కర్పూరీ ఠాకూర్‌ను స్ఫూర్తితో బీసీలు రాజకీయ అధికారం సాధించాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వరంగల్‌లోని హరిత హోటల్‌లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో కర్పూరీ ఠాకూర్ జయంతిసందర్భంగా స్థానిక సంస్థలలో బీసీల పాత్ర సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టి.చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు.





3 లో

## హెచ్‌ఐవి నియంత్రణలో

# ముందడుగు

- హెచ్‌ఐవి సోకినంత మాత్రాన నిరాశపడాల్సిన అవసరం లేదు
- ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది
- 1 కొత్త ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ మరియు టెస్టింగ్ సంచార వాహనాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్



వివరాలు-2లో

## గ్లోబల్ పారిశ్రామిక వేత్తలతో

# లోకేష్ మంతనాలు




2 లో

- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి
- ఏపీలో ఉన్న సానుకూలతలను వివరించిన యంగ్ మినిస్టర్
- విదేశాల్లోనూ మంగళగిరి చేనేతకు ఫుల్ ఇంపార్టెన్స్
- పారిశ్రామికవేత్తలకు చేనేత కండువాలతో సత్కారాలు

సూర్య
హైదరాబాద్ శనివారం
25 జనవరి 2025



# బాధిత మహిళలకు అండగా ఉంటాం : మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉన్నత అధికారై ఉండి అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతూ మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై రవాణా శాఖ మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ రోజు వార్త పత్రికలలో సదరు అధికారి దుష్ప్రవర్తనపై వచ్చిన వార్త దురదృష్టకర మని తెలువుతూ, మంత్రి ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికి సరెండర్ చేశామని, ఒక సీనియర్ అధికారి ద్వారా సమగ్ర విచారణ తక్షణమే చేపట్టి దీనికి కారకులైన ఉన్నత అధికారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇటువంటి దుష్ప్రవర్తనను ఉపేక్షించేది లేదని తెలిపారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. మరియు రాష్ట్రంలో ఇటువంటి దుస్స ఘటనలు ఎక్కడ తలెత్తినా ప్రభుత్వం దృష్టికి తెలియపరచాలని తెలిపారు. భవిష్యత్ లో మరో అధికారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటానికి తావు ఇవ్వకుండా చర్యలు ఉంటాయని, అధికార్లు రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

**బాధితురాలిని ఫోన్ పరామర్శించిన మంత్రి :** కడప జిల్లా రవాణా అధికారి నుండి లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో ఫోన్ లో మాట్లాడి పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వండి

**● నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్ర బాబు భేటీ ● విశాఖ స్టీల్‌కు ప్రత్యేక ప్యాకేజీపై ధన్యవాదాలు ● పోలవరానికి మరిన్ని నిధులు ఇవ్వాలని వినతి ● విభజన చట్టంలో రావాల్సిన నిధులపై దృష్టి సారింపు ● రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన సీఎం**



న్యూఢిల్లీ: దావోస్ పర్యటన అనంతరం దిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దాదావు 45 నిమిషాలపాటు వీరిరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రానికి ఆర్థిక సహకారం అందించాలని నిర్మలా సీతారామన్‌ను చంద్రబాబు కోరినట్లు సమాచారం. స్టీల్‌ప్లాంట్‌కి ఆర్థిక ప్యాకేజీ ప్రకటించినందుకు నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. 2025-26 సాధారణ బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించినట్లు తెలుస్తోంది. నిర్మలాసీతారామన్‌తో భేటీ అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు దిల్లీ విమానాశ్రయంలో ఇండోనేషియా వైద్య శాఖ మంత్రి బుడి సాదికిన్ను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. దావోస్ పర్యటన ముగించుకుని అర్ధరాత్రి దాటాక సీఎం దిల్లీ చేరుకున్నారు. దిల్లీ విమానాశ్రయంలో బుడి సాదికిన్ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం. సుమారు రూ. 45 వేల కోట్ల వరకు సవరించిన అంచనాలను కేంద్రం అంగీకరించాల్సి ఉంది. అయితే విడతల వారీగా కొన్ని నిధులను కేంద్రం విడుదల చేసింది. దయాఫ్రంవాల్, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి నిధులు విడుదల చేసింది. అయితే ఇప్పుడే పూర్తి స్థాయిలో పోలవరం నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ఎక్కడెక్కడ నిధులు పెండివగ్‌లో ఉన్నది వాటికి సంబంధించిన అంశాలను చంద్రబాబు కేంద్రమంత్రితో ప్రస్తావించారు. అనంతరం ముఖ్యమంత్రి.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై సీఎం చంద్రబాబు ఫోకస్ : దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# 30 మంది గ్లోబల్ పారిశ్రామిక వేత్తలతో మంతనాలు

**● ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి ● ఏపీలో ఉన్న సానుకూలతలను వివరించిన యంగ్ మినిస్టర్ ● విదేశాల్లోనూ మంగళగిరి చేనేతకు ఫుల్ ఇంపార్టెన్స్ ● పారిశ్రామికవేత్తలకు చేనేత కండువాలతో సత్కారాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ సదస్సులో బ్రాండ్ ఏపీ పునరుద్దరణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అండ్ టీమ్ పర్యటన కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో వెళ్లిన లోకేష్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సాగుతున్న పారిశ్రామిక విధానాలను తెలియజేశారు. నాలుగు రోజులపాటు జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీ అయ్యారు. స్విట్జర్లాండ్ పారిశ్రామిక వేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపించారు. 9 మంది వివిధరంగాల అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు.

**ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు**

కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందో ప్రత్యక్షంగా వివరించారు.

**బిల్ గేట్స్, మిట్టల్ తోనూ చర్చలు**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని సాక్షాత్కరించారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్కరణలు, ఫ్యార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యుఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని ఆవిష్కరించారు.

**మంగళగిరి చేనేత పరిమళం..**

దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి తీసుకెళ్లారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో సీఎం చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే సత్కరించారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన ముఖ్య కార్యదర్శి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : జనవరి: ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవరి 25వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఈనెల 25వ తేదీ రాష్ట్ర సచివాలయానికి సెలవు దినమైనందున ఒకరోజు ముందుగానే ఈ15వ జాతీయ ఓటర్ల దినోత్సవ ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు వద్ద సచివాలయ ఉద్యోగులతో సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్)ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్థంభం ఓటని భారత దేశ పౌరులుగా మరియు ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో 80 శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదై రికార్డు సృష్టించడం జరిగిందని గుర్తు మీనా ఈసందర్భంగా గుర్తు చేశారు.దేశ ఓటింగ్ వ్యవస్థ అంతటినీ ప్రజాస్వామ్య బద్ధంగా భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని ఆప్రక్రియలో భాగంగానే ఓటర్లందరిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఏటా జనవరి 25వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించు కున్న సీనియర్ ఓటర్లను సత్కరించు కోవడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక ఓటు హక్కు వినియోగ ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చే వారిని కూడా ప్రత్యేకంగా సత్కరించడం వంటి చర్యలు తీసుకుంటారని ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. అంతకు ముందు ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా కార్యక్రమంలో పాల్గొన్న అందరితో భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం,జాతి,కులం,వర్గం,భాష లేదాఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని ప్రతిజ్ఞ చేయించారు.ఈజాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమంలో సచివాలయ సాధారణ పరిపాలన శాఖ డిఎస్(జనరల్)కాళీ కుమార్,సచివాలయ ముఖ్య భద్రతాధికారి మల్లిఖార్జున, సచివాలయ సాధారణ పరిపాలన శాఖకు చెందిన పలువురు అధికారులు,ఉద్యోగులు,ఇతర విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# హెచ్ఐవి నియంత్రణలో మరో ముందడుగు

**● హెచ్ఐవి సోకినంత మాత్రాన నిరాశపడాల్సిన అవసరం లేదు ● ఆర్నెల్లపాటు ఎఆర్టి చికిత్స అందుకున్న వారికి నెలకు రు.4 వేల పెన్షన్ ● ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది ● 1 కొత్త ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ మరియు టెస్టింగ్ సంచార వాహనాల్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్ఐవి నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సొసైటీ () మరో ముందడుగు వేసింది. హెచ్ఐవి వైరస్ ద్వారా వ్యాపించే ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ, వైద్య పరీక్షా సౌకర్యాలను మారుమూల ప్రాంత ప్రజల ముంగిటికి తీసుకెళ్లేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ () సహకారంతో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ మరియు టెస్టింగ్ ()సంచార వాహనాల్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాకో() సహకారంతో కొనుగోలుచేసిన 10 కొత్త సంచార ఐసిటిసి వాహనాలను శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విజయవాడ సిద్దార్ధ వైద్య కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ స్థాయిల్లోని వైద్యకేంద్రాలలో అందుబాటులో వున్న16 ఐసిటిసిల ద్వారా హెచ్ఐవి వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివశించే వారికి కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం మొబైల్ ఐసిటిసిలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకొచ్చిన ఈ వాహనాల్లో వ్యాధి నిర్ధారణ కోసం మూడు వేర్వేరు కిట్లతో హెచ్ఐవి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. సాధారణ వైద్యసేవలు అందుకునేందుకు వీలులేని మారుమూల ప్రాంతాల ప్రజలతో పాటు, హెచ్ఐవి వైరస్ సోకి ప్రమాద స్థితిలో వున్న వారికి, జైళ్లలోని ఖైదీలు, ఇతర వర్గాల వారికి ఈ మొబైల్ ఐసిటిసిల ద్వారా ఎయిడ్స్ గురించి కౌన్సెలింగ్ తో పాటు పరీక్షలు చేస్తారన్నారు. ఈ మొబైల్ కేంద్రాలలో డిఫరెన్షియల్ హెచ్ఐవి స్క్రీనింగ్/పరీక్ష, కౌన్సెలింగ్, ఇండెక్స్ పరీక్ష, సామాజిక, లైంగిక నెట్‌వర్క్ మ్యాపింగ్, పరీక్ష, స్క్రీనింగ్ సైట్‌లలో గుర్తించబడిన పెండింగ్ హెచ్ఐవి రియాక్టివ్ కేసుల హెచ్ఐవి నిర్ధారణతో పాటు హెచ్ఐవి, ఎస్టిఐ చికిత్స సేవలు, ఎఆర్టి ప్రకారం ఎఆర్టి మాత్రల పంపిణీ వంటి సేవలందిస్తారన్నారు. ఈ మొబైల్ ఐసిటిసిలలో కౌన్సెలర్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, అటెండెంట్లు సేవలందిస్తారన్నారు. వీటి నిర్వహణకయ్యే వార్షిక వ్యయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. న్యాకో గ్లోబల్ ఫండ్ ఫర్ ఎయిడ్స్, టిబి మరియు మలేరియా () కింద ఎపిశాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (గ్రా) ద్వారా ఒక్కో వాహనం రూ.30.6 లక్షలు వంతున మొత్తం 10 వాహనాలను కొనుగోలు చేసిందన్నారు. హెచ్ఐవి వైరస్ బారినపడి ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయిన వారికి ఎఆర్టి కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు, వైద్య చికిత్స అందచేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా క్రమంగా ఆర్నెల్లపాటు వైద్య చికిత్స అందుకున్న వారికి ప్రభుత్వం నెలకు రు. 4వేల వంతున పెన్షన్ అందచజేస్తోందన్నారు. ఆర్నెల్లపాటు ఎఆర్టి కేంద్రాల ద్వారా వైద్య చికిత్స అందుకున్న వారి వివరాలు ఎపిశాక్స్ కు ఆటోమేటిక్గా అప్లోడ్ అవుతాయని, దాని ఆధారంగా ప్రభుత్వం వారికి పెన్షన్ అందచేస్తుందన్నారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ వివరాల తాజా సమాచారం ప్రకారం, దేశంలోని మొత్తం 25 లక్షలకు పైగా హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ కేసులు వుండగా, అందులో 2.22 లక్షల కేసులు మన రాష్ట్రంలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారు. మహారాష్ట్ర తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండవ అత్యధిక హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ కేసులను కలిగి ఉందన్నారు. అయితే, హెచ్ఐవి వ్యాప్తి నియంత్రణలో రాష్ట్రం గణనీయమైన వురోగతిని సాధించిందన్నారు. 1998 నాటితో పోలిస్తే 2.4 శాతం మేర వున్న వైరస్ వ్యాప్తిని క్రమంగా తగ్గించుకుంటూ వచ్చామని, ప్రస్తుతం రాష్ట్రంలో వైరస్ వ్యాప్తి రేటు 0.62 శాతానికి తగ్గిందని చెప్పారు. ఈ వైరస్ వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. ఎయిడ్స్ నియంత్రణ్ణో ఏపిశాక్స్ మ్రింత చిత్తుద్ధితో ప్నిచేయాల్ని మంత్రి సూచించారు. హెచ్ఐవి నిర్మూలనకు సంబంధించి ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నా రు. హెచ్ఐవి సోకటం నేరమేమీ కాదని, పొరపాట్ల కారణంగా ఈ వైరస్ సోకే అవకాశాలున్నాయన్నారు. ఇందుకు సంబంధించి క్రితం నాటి ఒక ఘటనను మంత్రి ఈ సందర్భంగా వివరించారు. వ్యాధి సంక్రమించినంత మాత్రాన నిరాశపడాల్సిన అవసరం లేదనీ, ఎఆర్టి సెంటర్లలో మందులు తీసుకుంటూ జీవితాన్ని పొడిగించుకోవచ్చునీ నఅన్నారు. సంక్రమిత(గ్రా) వ్యాధుల నుండి మాత్రమే కాక అసాంక్రమిత(గ్రా) వ్యాధుల నుండి కూడా ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

ప్రభుత్వ కృషిలో స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జీవన విధానంలో కొద్దిపాటి మార్పులు చేసుకోవటం ద్వారా రక్తపోటు, మధుమేహం వంటి అసాంక్రమిత వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పరీక్షలకు ప్రజలు ముందుకొచ్చి, సహకరించాలని మంత్రి కోరారు. ఆర్థిక వనరుల లోటు వున్నప్పటికీ ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్య ఆరోగ్య రంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి వివరించారు.

ఏటా 70 వేల మంది క్యాన్సర్ బారిన పడగా, 40 వేల మంది చనిపోతున్నారని దీనికి కారణం అవగాహన లోపమేన్ని అన్నారు. 6 నెలల నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ప్రభుత్వం 40 రకాల వైద్య పరీక్షలను నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుందన్నారు. ప్రజల ముందుకే తీసుకువచ్చిన వైద్య పరీక్షల వాహనాల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ప్రజల జీవనశైలిలో మార్పులు రావాల్సి ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ , ఎపిశాక్స్ పీడీ డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయ ఆయుర్వేద హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజమహేంద్రవరంలోని రౌండ్ పార్క్ దగ్గర, ఆనంద్ స్వీట్స్ ప్రక్కన, ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ ఆత్రేయ ఆయుర్వేద హాస్పిటల్ ని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ప్రారంభించారు. హాస్పిటల్ లో ప్రత్యేకించి ఫైల్స్ అండ్ ఫిస్టుల కోసం కేరళ పంచకర్మ క్షార సూత్రం, ఆక్యుపంక్చర్, కైరో ప్రాక్టిక్ సెంటర్ లున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యంకు సంబంధించిన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మంచి ఆయుర్వేద వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఆస్పత్రి యాజమాన్యం డా. కర్రి మల్లేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావు తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శుక్రవారం బాధ్యలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30 కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిపార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధవారం ఆమోద ముద్రవేయడం జరిగింది. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ్,అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్,హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిష్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు విజయసాయి రెడ్డి గుడ్ బై



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకుంది. వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విజయసాయి రెడ్డి.. ఇదే తన చివరి ట్వీట్ అని పేర్కొన్నారు.

# దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తెచ్చిపెట్టిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చెబుతుంటే చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ అని వైసిపి నాయకురాలు మాజీ మంత్రి రోజా సంచలన ఆరోపణలు చేశారు. వట్టి చేతులతో తిరిగి వస్తున్నారని రోజా విమర్శించారు

**రెడ్ బుక్ రాజ్యాంగంతో భయపడి పెట్టుబడిదారులు రావట్లేదు :** రోజా నేడు నగరిలో మీడియాతో మాట్లాడిన రోజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే పక్కనున్న రాష్ట్రాలకు భారీ పెట్టబడులు వచ్చాయని కానీ చంద్రబాబు కట్టుకథలు చెబుతూ ఏపీకి తిరిగి వస్తున్నారని ఆరోపించారు. దావోస్ లో చంద్రబాబు పెట్టుబడిదారులను మభ్య పెట్టాలని ఎంత ప్రయత్నం చేసినా వారు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంతో భయపడి పెట్టుబడిదారులు ఏపీలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడంలేదని రోజా పేర్కొన్నారు. దావోస్ కు పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదో? దావోస్ పర్యటన పేరుతో ప్రత్యేక విమానాలు సూట్లు, బూట్లు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన చంద్రబాబు బృందం ఎటువంటి ఫలితం సాధించలేక పోయిందని ఎద్దేవా చేశారు. ఇక దావోస్ కు పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదో చెప్పాలని మంత్రి రోజా ప్రశ్నించారు. అక్కడకు పవన్ వెళ్తే లోకేష్ స్థాయి తగ్గిపోతుందని భయపడి తీసుకువెళ్లలేదని మంత్రి రోజా షాకింగ్ కామెంట్స్ చేశారు. కక్ష సాధింపు చర్యలతో పెట్టుబడిదారులు వెనక్కు వైయస్ జగన్ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉండడంతో రాష్ట్రంలో పెట్టుబడులు దండిగా వచ్చాయని రోజా పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపైన కక్ష సాధింపు చర్యలకు దిగుతుండడంతో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు అంటూ నిలదీశారు. జగన్ పాలనలోనే మూడు పోర్టుల పనులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మచిలీపట్నం, మూల పట్నం, రామాయపట్నం మూడు పోర్టుల పనులు చేపట్టారని భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను జగన్ హయాంలోని 35 శాతం పూర్తి చేశారని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. గత జగన్ పాలనలో మూడు పోర్టుల పనులు పరుగులు పెట్టించారన్నారు.

# 49,218 మందికి రూ. 326 కోట్ల సబ్సిడీతో రుణాలు అందిస్తాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు.. బందరు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీలకు రూ. 326 కోట్ల సబ్సిడీ రుణాలను నాలుగు స్లాబ్స్ లలో 49,218 మంది లబ్ధిదారులకు అందిస్తామన్నారు. మొదటి స్లాబ్ గా 1 లక్ష వరకు, రెండో స్లాబ్ లో 1 నుంచి 3 లక్షలు, మూడో స్లాబ్ లో 3 నుంచి 5 లక్షల, నాలుగో స్లాబ్ క్రింద 8 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఈ రుణాలను లబ్ధిదారులు చెల్లించాల్సిన 10 శాతం షేర్ కూడా వారు చెల్లించకుండా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పథకాలు అందించలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం, మైనార్టీలకు సబ్సిడీ పథకాలు అందిస్తున్నామన్నారు. గతంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయన్నారు. అదేవిధంగా జిల్లాల్లో కూడా ఏవిధమైన యాక్టివిటీస్ నిర్వహించలేదన్నారు. యువగళంలో మంత్రి నారా లోకేష్ ముస్లిం, మైనార్టీల సమస్యలు నోట్ చేసుకున్నారన్నారు. దానిఫలితంగానే నేడు వేల మందికి సబ్సిడీ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. మొదటి నుంచి ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీల కళాశాలలు, ఐటీఐ కళాశాలలు మూతవేశారన్నారు. అదేవిధంగా కడపలో 25 కోట్లతో హజ్ హౌజ్ నిర్మిస్తే దానిని కూడా వృథా చేశారన్నారు. కర్నూలులో అబ్దుల్ హక్ యూనివర్సిటీ పనులు 40 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే దానిని కూడా కుంటుపడేలా చేసారన్నారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

- అందుకోసం దాతలు ముందుకు రావాలి
- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గతేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



# పీఏంఏవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- మెట్రో ఫేజ్‌ను జేవీగా చేపట్టాలి
- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించండి
- హైదరాబాద్, వరంగల్ డ్రైనేజీ స్కీంలకు నిధులు ఇవ్వండి
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. పీఏంఏవై (యూ)... పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని... ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్- కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇందులో కారిడార్: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్ - రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్ : ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్- మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్-: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని.. ఇందులో మొదటి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలు వలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

**పీఎం కుసుమ్‌ఆకింద లక్ష సౌర పంపులు కేటాయించండిఆ**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కుసుమ్ -సీ ఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం, డిప్యూటీ సీఎం కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్డీఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కొత్త పునరుత్పత్తి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని.. అందువల్ల ఆర్‌పీపీవో లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పునరుత్పత్తి విద్యుత్ నిర్వహణ కేంద్రాల అప్‌గ్రేడేషన్‌కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కర్పూరీ ఠాకూర్ స్ఫూర్తితోనే
# బీసీలకు అధికారం

- కర్పూరి ఠాకూర్ బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు
- బీసీలను చైతన్యం చేసేందుకు సభలు, సమావేశాలు
- తెలంగాణ రాష్ట్రం రాజకీయాల్లో బీసీలకు అన్యాయం
- ఆధిపత్య కులాలు రాజకీయంగా ఎదుగుతున్నారు
- బీసీలు సైతం రాజకీయంగా ఎదగాలి
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ సీట్ల పోటీ చేసి గెలవాలి
- రాజకీయ పదవుల్లో యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలి
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రత్న, బీహార్ మాజీ సిఎం కర్పూరీ ఠాకూర్ ను స్ఫూర్తితో బీసీ లు రాజకీయ అధికారం సాధించాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వరంగల్ లోని హరిత హెూటల్ లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో కర్పూరీ ఠాకూర్ జయంతిసందర్భంగా స్థానిక సంస్థలలో బీసీ ల పాత్ర సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా టి.చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల క్రితమే బీహార్ కు కర్పూరీ ఠాకూర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. బీసీ లను దేశంలో, రాష్ట్రంలో ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు మోసం చేసారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఆధిపత్య కులాలు రాజ్యాధికారం ద్వారా ఆర్థికంగా ఎదిగారని అన్నారు. జాతీయ స్థాయిలో బీసీ లు చాలా రాష్ట్రాల్లో రాజకీయ రంగాన్ని శాసిస్తున్నారని కానీ తెలుగు రాష్ట్రాల లో బీసీ లు యాచించే స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

త్వరలో జరిగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ సీట్లలో బీసీ వాదంతో బీసీ నేతలు పోటీ చేసి గెలువాలని అందుకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చొరవ తీసుకొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షత వహించిన డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో బీసీ ల రాజకీయ చైతన్య కోసం క్రుషి చేస్తామని అన్నారు. అంతకు ముందు కర్పూరీ ఠాకూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్వాగత వచనాలు డాక్టర్ కొంగ వీరాస్వామి పలుకగా ప్రొఫెసర్లు కూరపాటి వెంకటనారాయణ, దినేష్, విజయ్ బాబు, దిగంబర్ రావు, మాజీ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొలిపాక శ్రీలత, డాక్టర్ సాయిని స్వప్నిల్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, రామనాథం, వివేకానంద, వివిధ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తాడిశెట్టి క్రాంతీకుమార్, గొల్లపెల్లి వీరాస్వామి, రజనీ కుమార్, తిరునగరి శేషు, చందా మల్లయ్య, కటకం నరింగరావు, పి అశోక్, చామకూర రాజు, అవ్వారు వేణు, కొమరయ్య యాదవ్, సి హెచ్ రాములు, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

**కో ఆర్డినేటర్‌ల నియామకం...**

బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ను బలోపేతం చేసేందుకు గాను వరంగల్ జిల్లాలో కో ఆర్డినేటర్ లను నియమించడం జరిగింది. జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ గా ప్రొ.వీరాస్వామి,కో ఆర్డినేటర్ లుగా రాచకొండ ప్రవీణ్, సంపత్ పటేల్ తదితరులను నియమించారు.

## కరీంనగర్‌కుడంపింగ్ యార్డు సమస్య
# ప్రజలకు విముక్తి కల్పిస్తాం

**కేంద్రమంత్రి బండి సంజయ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. శుక్రవారం నాడు కరీంనగర్‌లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తాం. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుంది. విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా" అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. కాగా.. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఈరోజు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి



శంకుస్థాపనలు చేశారుకరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
డివిజన్ - 14, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.51/E.E.14/GHMC/2024-25, తేది: 24-01-2025
**పని పేరు:** డివిజన్ - 14, KZ, GHMC, క్రింద వివిధ రకముల పనులు, విల్ పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 57.76 లక్షలు. బిడ్స్ స్వీకరణకు పారంభ తేది మరియు సమయం :** 27-01-2025 ఉ॥ 11.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 03-02-2025 ఉ॥ 11.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 14, GHMC
DIPR.RO.No.9599-PP/CL/Advt/1/2024-25 , Dt: 24-01-2025



# కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు

- ఉన్న కంపెనీలు పోకుండా చూడండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి : రాష్ట్రంలో ఇంజినీరింగ్ చదివిన పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే ఉద్దేశంతో.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ కంపెనీల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికే ఐటీ కంపెనీలను పరిమితం చేయకుండా.. ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించింది. అలా వేల మంది ఇంజినీరింగ్ స్టూడెంట్స్‌కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ కంపెనీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటైన ఐటీ హబ్‌లకు రేవంత్ సర్కార్ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. అసలు ఆ హబ్‌లను పట్టించుకోవడం లేదు. దీంతో ఐటీ ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేటలోని ఐటీ హబ్‌కు ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో నెట్ ప్రొవైడర్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మినిస్టర్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కొత్త కంపెనీల సంగతి దేవుడెరుగు.. ఉన్న కంపెనీలు పోకుండా చూడండి! అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరం ఒక్కటే కాకుండా తెలంగాణలోని అన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటీ రంగాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో సుమారు ఎనిమిది ఐటీ హబ్‌లను ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. కానీ, కాంగ్రెస్ రాగానే మంచిగా నడుస్తున్న ఆ ఐటీ హబ్‌లు ఒక్కొక్కటిగా పట్టాలు తప్పుతున్నాయి. విద్యుత్, ఇంటర్నెట్ బిల్లులు కూడా కట్టని దుస్థితికి చేరుకున్నాయి. ఫలితంగా కంపెనీలు మూతపడుతున్నాయి. గత ప్రభుత్వం మీద కోపంతో ఇలాంటి దుశ్చర్యలు మానండి. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించే సదుద్దేశంతో నెలకొల్పిన ఈ ఐటీ హబ్‌లను సక్రమంగా నడపాలని కోరుతున్నాను అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు.


# ఎస్పీ ఎక్కడ?

- కలెక్టర్, పోలీసులపై పొంగులేటి ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరీంనగర్ పర్యటనలో పోలీసులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే తోసివేయడంపై అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్‌పైన పొంగులేటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. ఎస్పీ ఎక్కడ అంటూ సీరియస్ అయ్యారు. కరీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్య టన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా.. కరీంనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ జిల్లాకు చేరుకు న్నారు. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కరీంనగర్‌లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు. అనంతరం బైపాస్ రోడ్‌లో డంప్ యార్డ్‌ను సందర్శించనున్న కేంద్రమంత్రి కట్టర్.. అక్కడి నుంచి హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే
# సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు?



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "బనకచర్ల ద్వారా పెన్నా బేసిన్‌కు నీటిని తరలించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అప్పటి ప్రభుత్వం గోదావరి జలాల్లో 968 టీఎంసీలను తెలంగాణకు కేటాయించింది. అదే గోదావరి బేసిన్‌లో తెలంగాణలోని సీతమ్మసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సాగర్ ప్రాజెక్టు, కాళేశ్వరం మూడో టీఎంసీ, డాక్టర్ అంబేద్కర్ వార్ధా ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సలహాదారు ఏం చేస్తున్నారు? బనకచర్ల ప్రాజెక్టు ఆపాలని ఏపీ ప్రభుత్వానికి కనీసం లేఖ కూడా రాయలేదు. ఆ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు.

చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. రేపోమాపో ఏడీబీ నుంచి ఏపీ ప్రాజెక్టులకు నిధులు వస్తాయి. ఏపీ సీఎస్‌గా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. సలహాదారుగా పెట్టుకునేందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఇంకెవ్వరూ దొరకలేదా? మూడు నెలలు జైలుశిక్ష పడిన ఏకైక అధికారి ఆదిత్యనాథ్‌దాస్. ఆయన విషయంలో రేవంత్‌రెడ్డి గురుదక్షిణ చెల్లించారేమో అనిపిస్తోంది. తుంగభద్రలోనూ గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నిస్తున్నాయి. ఏపీ, కర్ణాటక తుంగభద్రకు గండికొడుతుంటే సీఎం ఎం చేస్తున్నారు? 2017లో ఏపీ ఇలాంటి ప్రయత్నం చేస్తే గట్టిగా అడ్డుకున్నాం. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. సెక్షన్ 3ని సాధించిందే భారాస పార్టీ. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా?ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వొకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి" అని హరీశ్‌రావు అన్నారు.

TVS

## బహిరంగ ప్రకటన

అర్హత కలిగిన ఆఫ్-బోర్డు చార్జర్ రీఫండ్ మొత్తాలను ఇంతవరకు క్లెయిమ్ చేయని అర్హులైన TVS iQube ఎలక్ట్రిక్ కస్టమర్‌లందరికీ ఈ ప్రకటన ఇవ్వడమైనది. 19 మే 2022 మరియు 06 ఏప్రిల్ 2023 మధ్య కాలంలో TVS iQube వాహనాలు కొన్న కస్టమర్‌లు, TVS iQube వెబ్‌సైట్ **https://www.tvsmotor.com/electric-scooters/tvs-iqube/goodwill-benefit** సందర్శించి వాహన గుర్తింపు నంబరు (విఐఎన్) నమోదు చేయడం ద్వారా రిఫండ్ మొత్తాలను క్లెయిమ్ చేసేందుకు తమ అర్హతను నిర్ధారించుకోవచ్చు, దానిని మేము నిర్ధారించుకుంటాము. ఆ తరువాత అర్హులైన కస్టమర్ తమకు హక్కు ఉన్న మొత్తాలను రిఫండ్ మొత్తాలను క్లెయిమ్ చేసేందుకు దానిలో పేర్కొన్న ప్రక్రియను ప్రాసెస్ చేయవచ్చు. అర్హులైన కస్టమర్‌లు ఈ బహిరంగ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 3 నెలల లోపు రిఫండ్‌ని క్లెయిమ్ చేసుకోవలసిన అవసరం ఉంది.

TVS మోటార్ కంపెనీ లిమిటెడ్ అర్హులైన కస్టమర్‌లందరినీ ఈ విషయంలో గత 18 నెలలుగా సంప్రదిస్తోంది. అయితే, ఇప్పటికీ తమ రిఫండ్ మొత్తాలను క్లెయిమ్ చేయని అర్హులైన కస్టమర్‌లు కొందరు ఉన్నారు.

ఏవైనా స్పష్టతల కోసం, కస్టమర్‌లు customercare@tvsmotor.comకి ఈమెయిల్ చేయడం ద్వారా TVS మోటార్ కస్టమర్ కేర్‌ని కూడా సంప్రదించవచ్చు లేదా TVS iQube website> FAQs> Benefit Schemes> Goodwill Benefit Scheme సందర్శించండి.

ఈ బహిరంగ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 3 నెలల లోపు ఈ విషయంలో అర్హత కలిగిన రిఫండ్ మొత్తాలను క్లెయిమ్ చేయడానికి, అర్హులైన కస్టమర్‌లందరికీ తుది నోటిఫికేషన్‌గా ఈ నోటీసు ఉపయోగపడుతుంది.

TVS మోటార్ కంపెనీ
పిబి నం. 4, హరిత
హోసూర్, తమిళనాడు- 635109.

*హెచ్చరిక: మోసపూరిత యాక్టివిటీ విషయంలో జాగ్రత్తగా ఉండవలసిందిగా కస్టమర్‌లకు సలహా ఇవ్వడమైనది. **www.tvsmotor.com** అధికారిక వెబ్‌సైట్. అర్హులైన కస్టమర్‌లు తమ రిఫండ్‌ని క్లెయిమ్ చేయడానికి ఏదైనా సొమ్ము లేదా చార్జీలు చెల్లించవలసిన అవసరం లేదని దయచేసి గమనించండి.*

సూర్య
హైదరాబాద్
శనివారం
25 జనవరి 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ఇప్పుడు దేశవ్యాప్తంగా,ప్రపంచ వ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలి అని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడం ద్వారా జపాన్ దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశ వాసులు,కేంద్ర ప్రభుత్వం వారు తప్పనిసరిగా స్పూర్తిగా తీసుకోవాలి.ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్ లో ఆ దేశానికే చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆ దేశ ప్రభుత్వం ప్లాస్టిక్ ను ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్ తో ముందుకు వెళ్లిందో మనం ఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఒలింపిక్స్ లో పాల్గొనే అథ్లెట్ లకు పడుకునేందుకు కార్డ్ బోర్డ్ మంచాలను, వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే.ఎందుకంటే ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్ లో కేవలం గరిష్ఠంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది అంటే అలా చేరిన చెత్త కుప్పం వల్ల వాతావరణం కలుషితం అయ్యి అవి గాలి,నీరు,ఆహారం రూపంలో చేరి అవి వివిధ వ్యాధులకు అలంబనగా మారి యావత్తు మానవాళిని కోలుకోలేని విధంగా కాటు వేస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు మనం ప్లాస్టిక్ ను విపరీతంగా, విచ్చల విడిగా వాడటం మూలాన ముంచుకొచ్చే భూతాపోన్నతి, వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవాల్సిందే అనేదానికి ప్రత్యేక్ష ఉదాహరణ ఇటీవల భీకరమైన వరదలు పాకిస్తాన్ ను పలకరించడం,ఈ ఏడాది మొదట్లోనూ వందేళ్లలో కనివినీ ఎరుగని రీతిలో అమెరికా మంచులో కూరుకుపోయి ఆస్తి, ప్రాణ నష్టం భారీ ఎత్తున సంభవించింది అంటే ఈ అనారోగ్య పరిణామం మూలానానే అనే మాట అక్షర సత్యం.ఒక విధంగా చెప్పాలంటే రీ

## ప్లాస్టిక్ కు గుడ్ బై చెప్పాల్సిందే

సైక్లింగ్ చేయడం అంటే అదేమీ పెద్ద పని ఏమి కాదు, అసాధారణ బ్రహ్మ విద్య అంత కన్నా కాదు. ఒక ప్లాస్టిక్ వస్తువు ద్వారా వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి వేరే వస్తువుగా మనం వాడుకోవడమే.ముఖ్యంగా మన దేశం విషయానికి వస్తే 250 రీ సైక్లింగ్ కేంద్రాలు అవసరం కాగా ప్రస్తుతం దేశంలో దాదాపు 16 ప్లాంట్లు మాత్రమే ఉండటం అవి హైదరా బాద్, అహ్మదాబాద్,సూరత్, థానే,ముంబై,ఢిల్లీ,చండీగఢ్,ఇండోర్, విశాఖ పట్నం, విజయ వాడ తదితర నగరాల్లో మాత్రమే ఉండటం మన దేశానికి సంబంధించి ఒక తీవ్ర లోటు గానే చెప్పాలి.కాబట్టి దేశవ్యాప్తంగా మరికొన్ని పెద్ద, చిన్న నగరాలలో, మున్సిపాలిటీ ల లో సైతం రీ సైక్లింగ్ ప్లాంటులు ఏర్పాటు చేస్తే ఈ ప్లాస్టిక్ ద్వారా ఉత్ప న్నం అయ్యే వ్యర్థాల బెడద తొలగి యావత్ మానవాళి ఉన్నంతలో ఆరోగ్యకరమైన, సుఖప్రదమైన జీవితం గడిపేందుకు నూటికి నూరుపాళ్లు అవకాశం ఉంటుంది.

ఏదిఏమైన పట్టపగ్గాలు లేకుండా తరుముకొస్తున్న ప్లాస్టిక్ భూతానికి సంకెళ్లు వేయాలంటే,దాని భరతం పట్టాలంటే మాత్రం ముందు మన కేంద్ర ప్రభుత్వం యొక్క ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు యావత్ మన దేశ ప్రజానీకంలో ఈ ప్లాస్టిక్ మహ మ్మారికి పూర్తి స్థాయిలో గుడ్ బై చెప్పేలా ఒక యుద్ధప్రాతిపదికన ప్రయత్నం తీసుకు రావాలి.ఏమైనా ఎక్కువ పడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల ఎంతటి పెను ముప్పు పొంచి వుందో ముందుగా ప్రతి ఒక్క దేశప్రజానీకం వివేకంతో,పరిణితితో ఆలోచించి తదనుగుణంగా ప్రత్యేకం గా కోలుకుంటున్న ఏదో ఒక స్థలంలో మాత్రమే ఆ వ్యర్థాలను ఉంచగలిగితే రీ సైక్లింగ్ చేయడానికి బాగా అవకాశం ఏర్పడి ఈ ప్లాస్టిక్ భూతానికి మన శరీరం వ్యాధిగ్రస్తం పాలు కాకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి ఒక ఆయుధం లా ఈ రీసైక్లింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. రీ సైక్లింగ్ వ్యవస్థకు జై కొట్టాలి!ప్లాస్టిక్ భూతాన్ని నామ రూపాల్లేకుండా తరిమి కొట్టడం మన బాధ్యతగా ప్రతి ఒక్క దేశప్రజానీకం భావించి అందుకు ఎనలేని చిత్తశుద్ధితో పాటుపడాలి!జైహింద్! హమారా భారత్ మహాన్

# కడప ఉక్కుకు 'సంకెళ్లు' పడుతున్నాయా?వేస్తున్న దెవరు?

- రాజకీయ వివక్ష చూపుతున్నారంటూ ఆవేదనలు
- నినదించే స్వరాలు మళ్లీ ఏకం అయ్యే ప్రయత్నాలు
- ఉద్యమాలపై పడిన కులం రంగు పడటంపై ఆందోళనలు
- ముందు దానిని కడగాలని నిర్ణయించుకున్న 'సీమ' నేతలు
- పెట్టుబడులతో భారీ పరిశ్రమ వస్తే సీమ ముఖ చిత్రం మారే అవకాశాలు

**బిఎస్వి భాస్కర్ రావు**
**సీనియర్ జర్నలిస్టు**



అసలు కారణం ఏమిటి? ఓట్లు- సీట్లేనా? ఈ పరిస్థితుల్లో రాయలసీమ ఉద్యమకారుల స్వరాలు ఎందుకు ఊపిరి పోసుకోవడం లేదనేది చర్చనీయాంశంగా మారింది. కులం రంగు పడిన నేపథ్యంలో ఉద్యమాలు నామమాత్రంగా మారాయని వారే చెబుతున్నారు. కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు గాలిలో దీపంలా మారింది. 2004 నుంచి 2024 వరకు ముగ్గురు సీఎంలు నాలుగుసార్లు శంకుస్థాపనలు చేసినా బాలారిష్టాలు దాటకపోవడానికి కారణం ఏమిటి? రాయలసీమలో కడప జిల్లా కూడా అంతర్భాగమే. పరిశ్రమల ఏర్పాటు విషయంలో కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతున్నట్లే కనిపిస్తోంది. కర్నూలు, అనంతపురం జిల్లాలపై చూపిస్తున్న శ్రద్ధ కడపపై కనిపించడం లేదనే మాటలు వినిపిసున్నాయి. అనంతపురం జిల్లాకు చెందిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ఎం. బాషా స్పందిస్తూ, "ఉద్యమాల నుంచి కులాన్ని దూరం చేయాలి" అని బాషా చెబుతున్నారు."కర్నూలు జిల్లాలో సుమారు 20 మంది యువ ఉద్యమకారులు చురుగ్గా పాల్గొనే వారు. ఉద్యమాన్ని హైజాక్ చేసిన సీనియర్ మాజీ ఎమ్మెల్యే ఆ యువకుల ఉనికి లేకుండా చేశారు" అని ఎస్ఎం. బాషా ఆవేదన చెందారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కర్నూలు జిల్లా ఓర్వకల్లులో వద్ద 1,200 ఎకరాల్లో రూ. 13 వేల కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రిక్ వాహన పార్కు ఏర్పాటుకు ముందడుగు పడింది. దీనికి రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కర్నూలే జిల్లా మంత్రి టీజీ. భరత్ సంయుక్తంగా పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో గత శుక్రవారం ఎంఓయు కూడా కుదిరింది.

ఓర్వకల్లు వద్ద ఏర్పాటు చేసే "ఈవీ పార్కు"లో 1,800 వందల కోట్లతో మౌలిక వసతుల కల్పించడానికి కార్యాచరణ కూడా సిద్ధం చేశారు. తద్వారా ఈ ఏడాది మార్చి నెలలో శంకుస్థాపనకు కూడా ముహూర్తం సిద్ధం చేశారు. దీనివల్ల 25 వేత మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేశారు. ఈవీ పార్క్ యాంకర్ యూనిట్ గా పీపుల్ టెక్ సంస్థ రూ. 300 కోట్ల రూపాయలతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాభహన తయారీ యూనిట్ ఏర్పాటు చేయడానికి వీలుగా భూములు కేటాయించడానికి సీఎం ఎన్. చంద్రబాబు సారథ్యంలోని క్యాబినెట్ ఆమోదం కూడా ఇచ్చింది.

కర్నూలు నగరానికి 18 కిలోమీటర్ల దూరంలోని జాతీయ రహదారి 40కి సమీపంలోనే ఉన్న ఓర్వకల్లు వద్ద ఇప్పటికే దేశీయ విమానాశ్రయం అందుబాటులో ఉంది. ఇక్కడికి బెంగళూరు, విజయవాడ మధ్య తోపాటు చెన్నైకి వారంలో రెండుసార్లు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పారిశ్రామికవేత్తలను ఆకర్షించడానికి ఇది కూడా పెద్ద వరంగా చెప్పవచ్చు. దీనివల్ల భారీ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి సాధించడానికి కూడా మార్గం ఏర్పడింది. దీనితో పాటుఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో దేశంలోనే మొదటిసారిగా చిప్ తయారీ సెమీకండక్టర్ పరిశ్రమ కూడా ఏర్పాటు కానుంది. జపాన్ కు చెందిన ఎంఎస్ఈతో మైక్రో టెక్నాలజీ కంపెనీ ( తో కలిసి స్థాపించడానికి ఒప్పందాలు కూడా కుదిరాయి. పరిశ్రమ భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని సందర్శించారు. వారికి ఇక్కడ 250 ఎకరాలు కేటాయించనున్నారు. ఇదిలావుండగా..

2014-19 కాలంలో సీఎం ఎన్. చంద్రబాబు అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని ఎర్రమంచి గ్రామం సమీపంలోని 600 ఎకరాల్లో దక్షిణ కొరియాకు చెందిన కియా పరిశ్రమ ఏర్పాటు చేయించడం ద్వారా 6,142 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశారు. సమీప గ్రామాల్లోని వారికి ఉపాధి కూడా లభించడానికి శ్రద్ధ తీసుకున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల కరువు జిల్లా నుంచి వలసల ఆగాయని మంత్రి ఎస్. సవితమ్మ కూడా చెప్పడం గమనార్హం.

2019 నాటికి ఈ పరిశ్రమ ఏర్పడిన తరువాత 2.5 ఏళ్లలో ఐదు లక్షల కార్లు ఇక్కడ ఉత్పత్తి చేసి, దేశీయంగా నాలుగు లక్షలు, ఇతర దేశాలకు లక్ష కార్లు ఎగుమతి చేసినట్లు కియా ఇండియా సంస్థ ఎండీ తే-జెన్ పార్క్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు అక్కడ పరిశ్రమ ఏర్పాటు చేయించడంతో పాటు, మౌలిక వసతులు కల్పించడానికి కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. 2025 టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపే అనంతపురం జిల్లా పెనుగొండకు సమీపంలోనే పాలసముద్రం వద్ద ఎయిర్ బస్ పరిశ్రమకు సీఎం చంద్రబాబు మార్గం సుగుమం చేసుకున్నారు. దీనిపైసీపీఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఏమన్నారం టే.. "అభివృద్ధి కార్యక్రమాల్లో వివక్ష, రాజకీయ పక్షపాతం సరైంది కాదు" అన్నారు. మాజీ సీఎం వైఎస్. జగన్ కడప జిల్లా వ్యక్తి అనేది కారణం కాకూడదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో నెల్లూరులో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల్లో రాయలసీమ ప్రాజెక్టులు, ఉక్కు కర్మాగారంపై కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు రాంభూపాల్ వెల్లడించారు.

2007 జూన్ 10న దివంగత సీఎం వైఎస్ఆర్ జమ్మలమడుగు సమీపంలోని అంబవరం వద్ద 20 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు తయారీ కర్మాగారం ఏర్పాటుకు బ్రహ్మణి ఇండస్ట్రీస్ ద్వారా భూమి పూజ చేశారు. అప్పట్లో దీనిని 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశ్రమ నిర్మిస్తామని ప్రకటించారు. బాలారిష్టాలు దాటని స్థితిలో ముగ్గురు సీఎంలు మారారు. మూడుసార్లు శంకుస్థాపనలు చేశారు. మినహా అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ పరిశ్రమ కడప జిల్లా పరిధిలో ఉండడమే కారణంగా కనిపిస్తోంది. రాష్ట్రం విడిపోయాక 2018లో సీఎం చంద్రబాబు గండికోట రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతంలోని కంబాలదిన్నె వద్ద శంకుస్థాపన చేశారు. 2019 డిసెంబర్ 23న సున్నపురాళ్లపల్లె వద్ద మాజీ సీఎం వైఎస్. జగన్ శంకుస్థాపన చేశారు. 2023లో మళ్లీ అదే ప్రాంతంలో జగన్ భూమి పూజ చేశారు. అంతకుముందే.. కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం ఈ ఉద్యమానికి ప్రొద్దుటూరుకు చెందిన టీడీపీ నేత ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆజ్యం పోశారనడంలో ఏమాత్రం సందేహం లేదు. వామపక్షాలు, అనుబంధ విద్యార్థి, యువజన సంఘాలు రంగప్రవేశం చేయాల్సిన అనివార్యమైన పరిస్థితి కల్పించారు. ప్రొద్దుటూరులో ఊపిరి పోసుకున్న ఉద్యమం సమీప ప్రాంతాలు జమ్మలమడుగు, మైదుకూరు వరకే కాకుండా రాజంపేట, రాయచోటి తాలూకాలకు విస్తరించడంలో ఉక్కు ప్రవీణ్ సఫలం అయ్యారు. విద్యార్థిలోకం ఐక్యంగా నినదించింది. ఈ పరిస్థితుల్లోనే 2018 జూన్ 20వ తేదీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ కడప జెడ్పీ కార్యాలయం ఆవరణలో 11వ రోజులు దీక్ష చేశారు. సీఎం ఎన్. చంద్రబాబు సూచనలతో దీక్ష సీఎం రమేశ్ దక్ష విరమించారు. మాజీ ఎంఎల్సీ బీటెక్ రవి కూడా ఏడు రోజులు దీక్ష చేశారు. ఇంతచేసిన సీఎం రమేశ్ ఇంకొందరు సహచర నేతలు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేశారనే చెప్పాలి. ఆ తరువాత..

2024 ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా విజయం సాధించారు. కడప జిల్లాకు చెందిన రమేశ్ అనకాపల్లి వద్ద స్టీల్, హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి సాధించారు. ఈ వ్యవహారంపై అప్పట్లోనే రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పి రెడ్డి నాగార్జునరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

"ఎందుకన్నా మీకు మన రాయలసీమ అంటే అంత కోపం? సీమపై ఎందుకు ఈ వివక్ష, సొంతగడ్డపై ఎందుకు మమకారం లేదు" అని ఎంపీ సీఎం రమేష్ ను నాగార్జున రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

"కడప వద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు అన్ని వనరులు ఉన్నాయి." అని ఏపీసీసీ మీడియా కమిటీ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు నర్రెడ్డి తులసిరెడ్డి గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న వారికి చిత్తశుద్ధి అవసరం. "కేంద్రం వద్ద తమ పలుకుబడి ఉపయోగించి, ప్రయోజనాలు సాధించాలి" అని వ్యాఖ్యానించారు. అనకాపల్లి వద్ద ప్రైవేటు రంగంలో కర్మాగారం ఏర్పాటు చేయగలిగిన పాలకులు అదే పద్ధతి కడపలో ఎందుకు సాధ్యం కాలేదనేది ప్రజలక సమాధానం చెప్పాలి" అని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

కడప ఉక్కుపై రాజకీయ నీలినీడలు కమ్ముకున్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిశ్రమ కోసం ఆమరణ దీక్ష చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ అనకాపల్లి నుంచి బీజేపీ ఎంపిగా గెలిచి, ప్రయివేటు రంగంలో అక్కడ పరిశ్రమకు అనుమతి సాధించడం వెనుక కూడా రాజకీయ కారణాలే ఉన్నాయంటున్నారు.

2014 ఎన్నికలు: కడప జిల్లాలోని పది సీట్లలో రాజంపేట మినహా తొమ్మిది స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. చిత్తూరులో ఆరు టీడీపీ ఎనిమిది వైసీపీ, కర్నూలులో మూడు టీడీపీ 11 వైసీపీ, అనంతపురం 12 టీడీపీ 2 వైసీపీ గెలుచుకుంది.

2019 ఎన్నికలు:రాయలసీమ నాలుగు జిల్లాల్లో 52 అసెంబ్లీ స్థానాలు ఉండగా, చిత్తూరు జిల్లాలో కుప్పం, అనంతపురం జిల్లాలో హిందూపురం, ఉరవకొండలో మినహా టీడీపీ ఎక్కడా గెలవలేదు. అంటే 49 సీట్లతో వైసీపీ భారీ విజయం సాధించింది.

2024 ఎన్నికలు: పరిస్థితి పూర్తిగా తిరగబడింది. ఏడు స్థానాలకు వైసీపీ పరిమితం కాగా, టీడీపీ కూటమి 45 స్థానాలు దక్కించుకుంది.

కడపలో బోణీ కొట్టినా కడప జిల్లాలోని పది స్థానాల్లో పులివెందులలో వైఎస్. జగన్, బద్వేలులో డాక్టర్ సుధ మాత్రమే విజయం సాధించారు. జమ్మలమడుగులో బీజేపీ నుంచి సీ. ఆదినారాయణరెడ్డి, రైల్వే కోడూరులో జనసేన నుంచి అరవ శ్రీధర్, టీడీపీ నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు విజయం సాధించి, రికార్డు నెలకొల్పారు. అంతకుముందు కడప ఉక్కు కోసం ఆమరణ దీక్షలు చేసిన పార్టీ నేతలతో పాటు ప్రజాప్రతినిధులు కూడా నోరుమెదపడం లేదు. దీనిపై సీపీఎం అనంతపురం జిల్లా నేత రాంభూపాల్ ఏమన్నారంటే... "అధికారం లేనప్పుటి స్వరానికి, పదవులు వచ్చిన తరువాత మాటలకు పొంతన ఉండడం లేదు. అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా సాగించిన పోరాటాలను హైజాక్ చేశారనడానికి ఇంతకుమించి ఉదాహరణ ఉండబోదన్నారు.

పోరాటాలకు కులం మసక రాయలసీమ సమస్యలు, ప్రాజెక్టుల కోసం సాగించిన ఉద్యమాలు అనేకం చరిత్రలో నిలిచిపోయాయి. ఉద్యమకారుల్లో ఐక్యత లోపించిందని చెప్పవచ్చు. దీనివల్ల నినదించే గొంతుకలు ఒకే వేదికపై రాలేని స్థితి వల్ల ప్రభుత్వాలకు కూడా చురుకుదనం తగలడం లేదు. ప్రాజెక్టులపై కర్నూలు జిల్లా నుంచి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి వివిధ వేదికలపై గొంతు వినిపిస్తూనే ఉన్నారు. రాయలసీమ ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటులో ఉద్యమకారుల తీరుపై రాయలసీమ అధ్యయన వేదిక అధ్యక్షుడు భూమన్ కలత చెందారు. "ఉద్యమకారులకు పార్టీలు ప్రధానం కాదు. కులాలు అంతకంటే ఏమాత్రం ప్రధానం కాకూడదు" అని గుర్తు చేశారు. "కొన్ని దశాబ్దాల పాటు కలసి నినదించిన గొంతులు వేరుగా ఉన్నాయి. ఇవన్నీ అంతరాలను పక్కకు ఉంచి మళ్లీ కలవాల్సిన అవసరం ఉంది" అని గుర్తు చేశారు. తనకు ఎదురైన అనుభవాన్ని భూమన్ 'ఫెడరల్ ఆంధ్రప్రదేశ్' ప్రతినిధితో పంచుకున్నారు.

"వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే రాయలసీమ ప్రాజెక్టులపై పోరాటానికి పిలుపు ఇచ్చాం. ఆ సమయంలో నాతో సహా చాలా మంది ఉద్యమకారులను గృహ నిర్బంధం చేసింది. దీనిపై కొందరు అపోహ పడినా, ఆ కాలువ వద్ద పోగైన వారందరూ భూమన్ కనిపించలేదనే మాటతో తాను ఉద్యమాలకు దగ్గరగానే ఉన్నారనే విషయాన్ని చెప్పకనే చెప్పారని అన్నారు. "ఆందోళనలకు దిగే ఉద్యమకారులకు వైసీపీ అధికారంలో ఉంటే ఒకరకంగా, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మరోరకంగా కులాలను ఆపాదిస్తున్నారు" అని ఆవేదన చెందారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తాను రాయలసీమ సమస్యలపై మాట్లాడకుండా లేను" అని భూమన్ గుర్తు చేశారు. సీమ సమస్యలపై పోరాటాలకు ఐక్య వేదిక అవసరం. ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని చెబుతున్నారు. అవి ఎప్పటికి ఫలిస్తాయనేది వేచిచూడాల్సిందే.

# 'రా' రక్షణలో దేశ సార్వభౌమత్వం సురక్షితం

- యుద్ధాలలో నిఘా వైఫల్యాల కారణంగానే 'రా' ఆవిర్భావం
- అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశ సరిహద్దులకు అవతల నిఘా
- 'ధర్మో రక్షతి రక్షితః' అనేది 'రా' నినాదం
- సమాచార సేకరణ మరియు గూఢచర్య కార్యకలాపాలలో రాటుదేలిన రా
- ఆర్ ఎం కావ్ "కావ్ బాయ్స్" గా పిలవబడే జూనియర్ల బృందానికి మార్గనిర్దేశం

**యేచన్ చంద్ర శేఖర్**
**8885050822**

ఒక దేశం యొక్క అంతర్గత శాంతిభద్రతలు మరియు సార్వభౌమత్వాన్ని కాపాడడంలో ఆ దేశపు నిఘా మరియు భద్రతా సంస్థలు అత్యంత కీలక భూమిక నిర్వహిస్తాయి. నిఘా సంస్థలు కీలకమైన సమాచారాన్ని సేకరించడం, రహస్య కార్యకలాపాలను నిర్వహించడం, జాతీయ భద్రత మరియు దేశ సార్వభౌమత్వానికి అంతర్గత మరియు బాహ్య వనరుల నుండి పొంచి ఉన్న ముప్పులను అంచనా వేయడం లాంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటాయి. ప్రపంచదేశాలన్నీ కూడా ఈ విషయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు ఆయా విభాగాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంటాయి. మన దేశంలో అంతర్గత భద్రతకు సంబంధించినంత వరకు "ఇంటెలిజెన్స్ బ్యూరో" (ఐబి) మరియు బాహ్య నిఘా మరియు భద్రతా విషయాలకు సంబంధించి "పరిశోధన మరియు విశ్లేషణ విభాగం" (రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ - 'రా') పని చేస్తున్నాయి. 'ధర్మో రక్షతి రక్షితః' అనేది 'రా' యొక్క నినాదం.

**రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) ఆవిర్భావం:**

1962 చైనా మరియు 1965 నాటి పాకిస్తాన్ యుద్ధాలలో నిఘా వైఫల్యాల కారణంగా 'రా' ఆవిర్భవించింది. సీమాంతర నిఘా, ఉగ్ర వాద నిరోధం మరియు భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడడంలో నిమగ్నమైన 'రా', భారతదేశ రక్షణ సామర్థ్యాలకు గణనీయమైన కృషి చేసింది. దేశ సరిహద్దు అవతల గట్టి నిఘా ఉంచే ఉద్దేశంతో 21 సెప్టెంబర్ 1968న 'రా'ను ఇంటలిజెన్స్ బ్యూరో (ఐబి) నుంచి వేరుచేసి ఒక సంస్థగా ఏర్పాటు చేసారు. అయితే మన దేశంలో నిఘా మరియు భద్రతా వ్యవస్థ మూలాలు బ్రిటిష్ పాలనతో ముడిపడి ఉన్నాయంటే ఆశ్చర్యం కలిగించవచ్చు. బ్రిటిష్ హయాంలో ఉత్తర భారతంలోని జబల్పూర్‌లో బందిపోటుల దాడులు సమస్యా త్మకం గా మారడంతో వారిని కట్టడి చేసేందుకు బ్రిటిష్ 1830లో "థగ్గీ మరియు దోపిడీ విభాగం" స్థాపించింది. ఈ సంస్థ అధికారులు కొందరు రహస్యంగా బందిపోట్ల బృందంలో సభ్యులుగా చేరి, ఎప్పటికప్పుడు వారి కదలికలను మరియు ఎత్తుగడలను పసిగట్టి స్వల్ప కాలంలోనే ఆ సమస్యను పరిష్కరించారు. ఈ ప్రణాళిక సత్ఫలితాలివ్వడంతో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తున్న స్వాతంత్రోద్యమ కారులను అణచివేసేందుకు సెంట్రల్ స్పెషల్ బ్రాంచ్ ఏర్పాటు చేసి థగ్గీ మరియు దోపిడీ విభాగం అధికారులను అందులోకి బదిలీ చేసి ఆ తరువాత సాధారణ నేరాలను కూడా అందులోకి చేర్చింది. 1904 లో దీనిని సెంట్రల్ క్రిమినల్ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్ గాను, 1906లో ఐబి గాను మార్చడం జరిగింది. దీనికి తోడు మిలిటరీ ఇంటెలిజెన్స్ (ఎంఐ) కూడా ప్రారంభించబడింది. దేశ విభజనానంతరం ఐబి భారతదేశానికి మరియు ఎంఐ పాకిస్థాన్ కు దక్కాయి. తొలి అధిపతిగా సంజీవి పిళ్ళై ఐబి విభాగాన్ని బ్రిటిష్ ఎంఐ-5 తరహాలో అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. బ్రిటిష్ హయాంలో దేశ అంతర్గత వ్యవహారాలను పర్యవేక్షించే ఐబి, 1951లో హిమ్మత్ సింగ్ కమిటీ సిఫారసుల మేరకు దేశ సరిహద్దుల అవతల బాధ్యతలను కూడా భుజానికెత్తుకుంది. తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఐబి పాత్రను కేవలం దేశ అంతర్గత వ్యవహా రా లకు మాత్రమే పరిమితం చేసి, సరిహద్దుల అవతల నిఘా కోసం ప్రత్యేకంగా 'రా' ఏర్పాటు చేయబడింది. 1954లో 1,20,000 చ.కి. భారత భూభాగాన్ని కైవసం చేసుకోలనే దురుద్దేశంతో చైనా ఒక మ్యాప్ విడుదల చేసినప్పటికీ పైకి మాత్రం అది మానవ తప్పిదంగా పేర్కొంది. చైనా కదలికలను మరియు యుద్ధ ప్రణాలికలను పసిగట్టడంలో ఐబి విఫలమవడంతో 1962 యుద్ధంలో భారత్ ఓడిపోయిం ది. ఈ వైఫల్యం నేపథ్యంలో ఐబి పని తీరును మెరుగుపరచేందుకు సాంకేతికతను జోడించడం, ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు లాంటి చర్యలు చేపట్టి చైనా సరిహద్దుపై పూర్తి దృష్టి కేంద్రీకృతం చేసినప్ప టికీ, మరో సారి ఐబి వైఫల్యం కారణంగా 1965లో పాకి స్థాన్ భారతదేశంపై యుద్ధానికి ఒడిగట్టింది. దీంతో ఐబి కి ప్రత్యామ్నాయంగా మరొక సంస్థ ఏర్పాటు చేయాలన్న ఆలోచన తెరపైకి రావడం, యుద్ధ విరమణకు భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మరియు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ 10 జనవరి 1966న సంతకం చేసిన పిదప అనూహ్య పరిస్థితులలో శాస్త్రిజీ మరణించడం తో 1966 జనవరి 24న ఇందిరాగాంధీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఆమె అనుభవజ్ఞుడు మరియు గతంలో ప్రధాని జవహ ర్లాల్ నెహ్రూ రక్షణ బాధ్యతలను పర్యవేక్షించిన రామేశ్వర్ నాథ్ (ఆర్ ఎన్)




కావ్ తో సమావేశం ఏర్పాటు చేసి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేకించి దేశ సరిహద్దులకు అవతల నిఘా కార్యకలా పాలు నిర్వహించేలా ఒక సంస్థను ఏర్పాటుచేయాలని సూచించడం తో ఆయన రెండు నెలల తరువాత ఒక ప్రణాళికను సమర్పించారు. ఆ సంస్థ అధిపతి నేరుగా ప్రధానమంత్రికి రిపోర్ట్ చేయాలన్న సవరణ తో ఆమోదించగా క్యాబినెట్ కార్యదర్శి బి ఎస్ జోషి ఆ సంస్థకు "రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్" అనే పేరు పెట్టారు. 21 సెప్టెంబర్ 1968న దక్షిణ ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా 20 మిలియన్ అమెరి కా డాలర్ల బడ్జెట్ తో 'రా' స్థాపించబడడంతో ఐబి దేశ అంతరంగిక భద్రతా వ్యవహారాలను పర్యవేక్షించేలా పరిమితం చేయబడింది. 'రా' యొక్క గూఢచారుల పేర్లను గుర్తుంచుకోవాలే తప్ప ఎట్టి పరిస్థి తుల లోను అధికారిక పత్రాలపై, రికార్డులలో కనీసం కాగితం ముక్క పై కూడా రాయకూడదన్న షరతును కావ్ విధించడంతో, అధికారుల ఛాంబర్ పై కూడా వారి పేర్లు ఉండేవి కావు. సీనియర్ అధికారుల ను సెక్రెటరీ అని జూనియర్ అధికారులను అండర్ సెక్రటరీ అని పిలిచే వారు. అయితే ఐబి పరిధిని కేవలం దేశ ఆంతరంగిక నిఘా పర్యవేక్షణకు పరిమితం చేయడం, సరిహద్దు అవతల పర్యవేక్షణ కోసం 'రా' ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో ఐబి లో అంతర్గత అసమ్మతి చెలరేగడం, 'రా' అధికారుల విదేశీ పర్యటన ఖర్చుల బిల్లు లు క్యాబినెట్ ఆమోదం పొందవలసి ఉండడంలో జాప్యం జరిగేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇందిరాగాంధీ 'రా' అధిపతికి నేరుగా క్యాబినెట్ స్థాయి ఆపాదించడంతో 'రా' సమర్థవంతంగా పనిచేయనారంభించింది. ఆశ్చర్యకరంగా దేశ అత్యున్నత పదవులైన ప్రధాన మంత్రి మరియు ఉపరాష్ట్రపతి పదవులను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలైన అటల్ బిహారీ వాజపేయి మరియు వెంకయ్య నాయుడు నిర్వహించినప్పటికీ, 'రా' లో నియామక సమయంలో అధికారులు, తాము కానీ లేదా తమ కుటుంబంలోని ఇతర సభ్యులెవరూ కానీ ఆర్ఎస్ ఎస్ లేదా కమ్యూనిస్ట్ తో సంబంధం లేదు అన్న ధృవపత్రం సమర్పించాల్సి ఉంటుంది. 'రా' ఏ ఇతర ప్రభుత్వ సంస్థకు జవాబుదారీగా ఉండదు కనుక ఇది సమాచార హక్కు చట్టంలోని నిబంధనల నుండి మినహాయించబడింది.

**నియామకం మరియు పని తీరు:** 'రా' అధికారులు యునైటెడ్ కింగ్డ మ్, అమెరికా మరియు ఇజ్రాయెల్ లాంటి దేశాలలో ఆత్మరక్షణ పద్ధతులు మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో శిక్షణ పొందుతారు. స్వల్పకాలిక ప్రాథమిక శిక్షణ అనంతరం ఉద్యోగ నిర్వహణలో భాగంగా వీరు వాస్తవ ప్రపంచ పరిస్థితులలో సమాచార సేకరణ మరియు గూఢచర్య కార్యకలాపాలలో రాటుదేలు తారు. ఆర్థిక, అంతరిక్ష, సమాచార భద్రత, ఇంధన భద్రత, శాస్త్ర సాంకేతిక మరియు ఇతర రంగాల గురించి, వివిధ భాషలు ఎలా మాట్లాడాలో మరియు భౌగోళిక వ్యూహాత్మక విశ్లేషణ ఎలా చేయాలో నేర్చుకుంటారు. కేవలం దేశ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే ఒక వ్యక్తిని మిత్రుడిగా లేదా శత్రువుగా పరిగణించాలే తప్ప వ్యక్తిగతంగా ఏ వ్యక్తి కూడా తమకు మిత్రుడు లేదా శత్రువు కాదు అన్న సూత్రం వీరికి బోధిస్తారు. దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు ఫీల్డ్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో కఠినమైన వాతావరణ పరిస్థితులలో పని చేయడం మరియు రహస్య కార్యకలాపాలను నిర్వహించడం, పట్టుబడకుండా తప్పించుకోవడం, పట్టుబడిన సందర్భాలలో విచారణను ఎదుర్కోవడం, సమాచార సేకరణ కోసం పరిచయాలను పెంచుకోవడంతో పాటు ఇతర నిఘా సంబంధిత నైపుణ్యాలను వారు నేర్చుకుంటారు.

**'రా' రాటుదేలడంలో కావ్ పాత్ర:**

శ్రీనగర్ జిల్లా నుండి వలస వచ్చిన కాశ్మీరీ హిందూ పండిట్ కుటుంబంలో రామేశ్వర్ నాథ్ కావ్ 2 అక్టోబర్ 1917న బనారస్లో జన్మించారు. సివిల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణుడై 1940లో ఇండియన్ ఇంపీరియల్ పోలీస్ అధికారిగా కాన్పూర్లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్గాను ఆ తరువాత బ్రిటీష్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో చేరిన మొదటి భారతీయులలో అతను ఒకడు. 1947లో ఐబి లో నియమితుడైన కావ్ భోలా నాథ్ మల్లిక్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందాడు. ఆయన రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, జవహర్లాల్ నెహ్రూలకు సన్నిహిత సలహాదారు మరియు భద్రతాధికారిగా వ్యవహరించారు. 1962 ఇండో-చైనా యుద్ధంలో భారతదేశం పరాజయం తర్వాత ఆపరేషన్ జిబ్రాల్టర్ (1965) అంచనా వేయడంలో వైఫల్యం, భారత భద్రతా వ్యవస్థలో, ప్రత్యేకించి ఇంటెలిజెన్స్ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సాంకేతిక మేధస్సును సేకరించడం, టిబెట్ మరియు హిమాలయ సరిహద్దులో శత్రు రేఖల వెనుక నిఘా కార్యకలాపాలను నిర్వహించడంలో కావ్ ప్రముఖ పాత్ర వహించారు. కావ్ ఒడిశాలోని ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ (ఏ ఆర్ సి)కి మొదటి డైరెక్టర్ ఇన్ చీఫ్. 1966 తర్వాత, ప్రత్యేకించి 1967 మరియు 1975 మధ్య ప్రధానమంత్రి ఇందిరాగాంధీ యొక్క ముఖ్యమైన నిర్ణయాలలో ప్రధానమంత్రి పిఎన్ హస్కర్తో కలిసి కీలక పాత్ర పోషించారు. 'రా' ని ఆయన అత్యంత సమర్థవంతమైన మరియు బలీయమైన సంస్థగా నిర్మించారు. 'రా' ప్రారంభమైన మూడేళ్ళలోనే అప్పటి తూర్పు పాకిస్తాన్లో పాకిస్తాన్ యొక్క బెంగాలీ వ్యతిరేక ప్రచారాన్ని భారతదేశానికి అనుకూలంగా మలుచుకోవడంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించింది. సిక్కింలోని హిమాలయ ప్రాంతాన్ని చైనా ముక్కు కింద నుండి లాక్కొని భారతదేశంలో భాగం చేయడంలో ఆయన చూపిన చొరవ శ్లాఘనీయమైనది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అయిన మొసాద్తో రహస్య సంబంధాన్ని ఏర్పరచుకోవడంలో అతను చేసిన విశేషమైన కృషి రెండు దేశాల మధ్య విశ్వాస బంధాన్ని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడింది. అంతేకాదు, ఆయన పటిష్టమైన జాతీయ భద్రతా వ్యవస్థ "నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్" యొక్క రూపశిల్పి కూడా. జాతీయ ప్రయోజనాల కోసం అవిశ్రాంతంగా పనిచేసిన ఆయన ఎమర్జెన్సీ విధింపుపై తన అసమ్మతిని వ్యక్తపరిచారు. తొమ్మిదేళ్లపాటు 'రా' అధిపతిగా కొనసాగిన అనంతరం 1977లో పదవీ విరమణ చేశారు. అయితే ఇందిరాగాంధీ తిరిగి 1980లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన ఆమె భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. దేశంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ స్థాపన మరియు అభివృద్ధిలో బి ఎన్ మల్లిక్ తర్వాత అతను రెండవ అతిపెద్ద పేరు. ఆయన సేవలకు గుర్తింపుగా "కావ్ మెమోరియల్ లెక్చర్" పేరుతో వార్షిక ఉపన్యాసాన్ని నిర్వహించే 'రా' దాని శిక్షణా సంస్థకు "ఆర్ ఎన్ కావో ట్రైనింగ్ అకాడమీ" అని నామకరణం చేసింది. భారతదేశ చరిత్రలో ఒక ఉత్తేజకరమైన మరియు ముఖ్యమైన అధ్యాయానికి ఆయన వ్యక్తిగతంగా చేసిన కృషి సువర్ణాక్షరాలతో లిఖించదగినది. 20 జనవరి 2002 తెల్లవారుఝామున ఆయన తుది శ్వాస విడవడంతో భారత గూఢచార చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసింది. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం జాతీయ భావాలు గల వారందరికీ అత్యంత స్ఫూర్తిదాయకం. "నసిహత్ మత్ దో, నమునా బన్ జావో (సలహా ఇవ్వకండి, ఇతరులు అనుసరించడానికి ఒక ఉదాహరణను చూపండి)" అని తరచూ అనే ఆయన మాటలు గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆర్ ఎం కావ్ "కావ్ బాయ్స్" గా పిలవబడే జూనియర్ల బృందానికి మార్గనిర్దేశం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ నిఘా మరియు భద్రతా సంస్థల జాబితాలో భారత్ యొక్క 'రా' ఐదవ స్థానంలో ఉండగా, మొదటి నాలుగు స్థానాల్లో వరుసగా అమెరికా యొక్క సిఐఏ, ఇజ్రాయెల్ యొక్క మొస్సాద్, యునైటెడ్ కింగ్డమ్ యొక్క సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎంఐ-6) మరియు రష్యా యొక్క ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఉన్నాయి. మన దాయాది దేశం పాకిస్థాన్ ఆరవ స్థానంలో ఉంది.

సూర్య
హైదరాబాద్
శనివారం
25 జనవరి 2025


# కిమ్ చాలా స్మార్ట్.. భేటీ అవుతా : ట్రంప్



వాషింగ్టన్ : ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తో త్వరలో భేటీ అవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గతంలో కూడా వీరిద్దరూ సమావేశమైన విషయం తెలిసిందే. ఇరు దేశాల చర్చలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ స్పందిస్తూ.. తప్పకుండా.. అతడికి నేనంటే ఇష్టం అని వ్యాఖ్యానించారు. కిమ్ చాలా స్మార్ట్ అని కొనియాడారు. దక్షిణ కొరియా, అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందని ఉత్తర కొరియా ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సమకూర్చుకుంటున్నట్లు ప్యాంగ్యాంగ్ కొన్నాళ్ల క్రితం హెచ్చరించింది. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడువులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్లు పోయారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. కానీ, అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉ.కొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి.

బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు. ఉభయ కొరియాల మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గతేడాది వరుసగా ప్యాంగ్ యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కవ్వింపు చర్యలతో సియోల్తో సంబంధాలు పూర్తిగా దిగజారాయి. కొన్నాళ్ల క్రితం నాటి యూఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటించారు. అదే సమయంలో తూర్పు సముద్రంలోకి కిమ్సేన బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.



# అమ్మాయిలపై వివక్ష చూపొద్దు

## అంతే కృతనిశ్చయంతో కేంద్ర ప్రభుత్వం ఉంది

● ఆడపిల్లల సాధికారతను కొనసాగించడానికి కంకణ బద్ధులం ● అవకాశాలను అందించడానికి మా ప్రభుత్వం నిబద్ధతగా ఉంది ● జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్వీట్లు

న్యూఢిల్లీ: ఆడపిల్లలకు సాధికారత కల్పించేందుకు మరియు ఆమెకు విస్తృత అవకాశాలను అందించడానికి మేము మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. అన్ని రంగాలలో ఆడపిల్లలు సాధించిన విజయాల పట్ల భారతదేశం గర్విస్తోంది. వారి విన్యాసాలు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ పోస్టు పెట్టారు
ఆడపిల్లల సాధికారతకు దోహదపడిన విద్య, సాంకేతికత, నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ మొదలైన రంగాలపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. ఆడపిల్లల పట్ల ఎలాంటి వివక్ష లేకుండా చూసుకోవడంలో మేము సమానంగా దృఢంగా ఉన్నామన్నారాయన. ప్రతి సంవత్సరం జనవరి 24 న జరుపుకునే జాతీయ బాలికా దినోత్సవం, బాలికల హక్కులు, విద్య మరియు సంక్షేమాన్ని హైలైట్ చేయడానికి అంకితమైన ముఖ్యమైన సందర్భం.కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా 2008లో ప్రారంభించబడింది, ఈ దినోత్సవం బాలికలను సాధికారత చేయడం మరియు లింగ వివక్ష యొక్క అడ్డంకులు లేకుండా వారు అభివృద్ధి చెందగల వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.
ప్రభుత్వ పత్రికా ప్రకటన ప్రకారం, జాతీయ బాలికా దినోత్సవం అనేది బాలికల హక్కుల గురించి అవగాహన పెంపొందించడానికి మరియు వారికి లింగ వివక్ష లేకుండా సమాన అవకాశాలు మరియు మద్దతును అందించడానికి ఒక అవకాశం. బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను ఎత్తిచూపడం, వారికి విద్యను ప్రోత్సహించడం మరియు బాలికలను సమానంగా గౌరవించేలా సమాజాన్ని ప్రోత్సహించడం కూడా ఈ రోజు కోరుకుంటుంది. ఆడపిల్లల పట్ల సామాజిక దృక్పథాన్ని మార్చడం, ఆడ భ్రూణహత్యల వంటి సమస్యలను పరిష్కరించడం, క్షీణిస్తున్న లింగ నిష్పత్తి గురించి అవగాహన పెంచడం మరియు ఆడపిల్లలకు మరింత సమగ్రమైన మరియు సమానమైన వాతావరణాన్ని పెంపొందించడం వంటి వాటిపై కీలక దృష్టి ఉంది అని పేర్కొన్నారు. పిల్లల లింగ నిష్పత్తిని పెంపొందించడానికి మరియు వివిధ చర్యల ద్వారా బాలికలకు సాధికారత కల్పించడానికి మోదీ ప్రభుత్వం 2015లో బేటీ బచావో బేటీ పఢావో (కూతుళ్లను రక్షించండి, కుమార్తెలను చదివించండి) అనే పథకాన్ని ప్రారంభించిన విషయం విదితమే.
జాతీయ బాలికా దినోత్సవం ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను చర్చించడానికి మరియు పరిష్కరించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది. వీటిలో బాల్య వివాహాలు, ఆడ భ్రూణహత్యలు, విద్య, వైద్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి.
ఈ సమస్యలపై చర్చను రూపొందించడానికి మరియు వాటిని పరిష్కరించడానికి పరిష్కారాలను రూపొందించడానికి ఈ రోజు ఒక అవకాశం అని పేర్కొన్నారు ప్రధాని. బాలికలకు సాధికారత కల్పించడం మరియు సమానత్వం మరియు అవకాశాల వాతావరణాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఈ రోజు ఒక ముఖ్యమైన రిమైండర్గా పనిచేస్తుంది. వివిధ కార్యక్రమాలు, విధానాలు మరియు అవగాహన ప్రచారాల ద్వారా, ప్రభుత్వం లింగ అసమానతలను తొలగించడానికి, విద్యను ప్రోత్సహించడానికి మరియు దేశవ్యాప్తంగా బాలికల ఆరోగ్యం మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి చురుకుగా పని చేస్తోంది.
ఈ ప్రయత్నాలు వ్యక్తిగత జీవితాలను ఉద్ధరించడమే కాకుండా మరింత సమగ్రమైన మరియు ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి దోహదం చేస్తాయి. ప్రతి ఆడపిల్ల యొక్క సామర్థ్యాన్ని గుర్తించడం అనేది అందరికీ ప్రకాశవంతమైన మరియు మరింత సమానమైన భవిష్యత్తును రూపొందించే దిశగా ఒక అడుగు అని వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ సీఎం పదవి ఇస్తామన్నారు

● ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగింది ● బీజేపీపై సిసోదియా సంచలన ఆరోపణలు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోదియా సంచలన ఆరోపణలు చేశారు. తాను తిహాడ్ జైల్లో ఉన్న సమయంలో.. బీజేపీ తనకు ముఖ్యమంత్రి పదవిని ఆఫర్ చేసిందని ఆయన అన్నారు. ఒక జాతీయ మీడియా ఛానెల్ ప్రతినిధితో మాట్లాడుతూ సిసోదియా ఈ వ్యాఖ్యలు చేశారు.
గతంలో ఢిల్లీ ఉపముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా పనిచేసిన సిసోదియా.. ఆ తరువాత మద్యం పాలసీ కుంభకోణం ఆరోపణల్లో విచారణ ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆయన 17 నెలలపాటు తిహాడ్ జైల్లో గడిపారు. ఆ తరువాత ఆగస్టు 2024లో ఆయనకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే ఆయన కూడా మద్యం పాలసీలో ఆర్థిక నేరాల ఆరోపణలపై జైలుకు వెళ్లాల్సి వచ్చింది. అయితే వీరిద్దరూ ప్రస్తుతం బెయిల్ పై జైలు నుంచి విడుదలై ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీజేపీ, ఆప్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఈ క్రమంలోనే మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా బీజేపీపై ఆరోపణలు చేశారు. జైల్లో నేను తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని బీజేపీకి అర్థమైంది. నా భార్య అనారోగ్యంతో బాధపడుతున్నదనీ, కుమారుడు చదువుకుంటున్నాడనీ వాళ్లకు తెలుసు. అప్పుడే బీజేపీ నాకు అల్టిమేటం ఇచ్చింది. అరవింద్ కేజ్రీవాల్ను వదిలేయ్ లేదా జైల్లోనే మగ్గిపో అని బెదిరించారు. బీజేపీలో చేరితే ఆప్ ఎమ్మెల్యేల కూటమిని విచ్ఛిన్నం చేస్తామని, నన్ను ముఖ్యమంత్రిని చేస్తామని కూడా ఆఫర్ ఇచ్చారు. ఆ ఆఫర్ను అంగీకరించకుంటే, నాకు సుదీర్ఘ జైలు జీవితం తప్పదని హెచ్చరించారు, అని సిసోదియా ఆరోపించారు.
సిసోదియా ఇంతటి ఆగకుండా కమలం పార్టీపై మరింతగా విమర్శించారు. ఇది బీజేపీ విధానం. ఇతర పార్టీల నేతలను కొనుగోలు చేస్తారు. వ్యతిరేకంగా ఉన్న నాయకులను లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తారు. స్కూళ్లు, ఆసుపత్రులు, ప్రజల అవసరాలు, సంక్షోమం.. ఈ అంశాలు వాళ్లు పట్టించుకోరు. కేవలం అధికారం కోసం మాత్రమే పని చేస్తారు అని సిసోదియా మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో జాంగ్పురా నియోజకవర్గం నుంచి ఆప్ పార్టీ తరవున మనీష్ సిసోదియా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతోంది.
మరోవైపు బీజేపీ నేతలు కూడా ఆప్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆప్ పార్టీపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆప్ ప్రభుత్వం అవినీతి రికార్డులు సృష్టించింది, అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా విమర్శించారు. పశ్చిమ ఢిల్లీలో జరిగిన సభలో కేజ్రీవాల్పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేజ్రీవాల్ అమాయకుడిగా నటిస్తూ అబద్ధాలు చెబుతారు. ఆప్ ప్రభుత్వం మద్యం కుంభకోణం, వక్ఫ్ బోర్డు కుంభకోణాలతో అక్రమాలకు పాల్పడింది, అని ఆరోపించారు.ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. ఢిల్లీ కరెంట్ కోతలు ఎక్కువని.. యమున నది కలుషితమైందని చెబుతూ.. కేజ్రీవాల్ అందులో మునిగి స్నానం చేయగలరా? అని సవాల్ చేశారు. ఆప్ పార్టీ పరిపాలనలో ఢిల్లీ మురికికుంపగా మారిందని మండిపడ్డారు.

# ఫెడరల్ కోర్టులో ట్రంప్కు ఎదురుదెబ్బ..

## జన్మతః పౌరసత్వ రద్దు అమలుపై స్టే!



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు ఎదురుదెబ్బ తగిలింది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన అత్యంత ఆర్భాటంగా జారీ చేసిన జన్మతః పౌరసత్వం రద్దు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అమెరికా ఫెడరల్ కోర్టులో అవరోధానికి లోనైంది. ఆ ఉత్తర్వులను అమల్లోకి రాకుండా ఆపాలని కోరుతూ నాలుగు రాష్ట్రాలు వేసిన పిటిషన్ను విచారణ చేసిన అమెరికా డిస్ట్రిక్ట్ జడ్జి జాన్ సి. కాఫ్నర్ ఆ ఉత్తర్వును తాత్కాలికంగా నిలిపివేశారు.
జడ్జి కాఫ్నర్ ఉత్తర్వులపై వ్యాఖ్యానిస్తూ.. ట్రంప్ ఉత్తర్వులు రాజ్యాంగానికి విరుద్ధం. అవి అమల్లోకి రాకుండా తాత్కాలికంగా నిలిపివేస్తున్నాను, అని పేర్కొన్నారు. డెమొక్రాట్స్ అధికారంలో ఉన్న వాషింగ్టన్, ఆరిజోనా, ఇల్లినాయిస్, ఒరెగన్ రాష్ట్రాలు సంయుక్తంగా వేసిన పిటిషన్ను గురువారం విచారణ చేసి ఆయన ఈ తీర్పును ఇచ్చారు. అయితే ఈ పిటిషన్ విచారణ ఇకపై కీలకంగా మారనుంది. మరోవైపు, ట్రంప్ ఈ తీర్పుపై స్పందిస్తూ, తాము కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా అప్పీల్ చేస్తామని స్పష్టం చేశారు.

### పౌరసత్వ రద్దు ఆదేశాలపై విమర్శలు

ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన వెంటనే వలసదారుల పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేసే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణకు విరుద్ధమని డెమోక్రటిక్ పార్టీ నేతలు, భారతీయ అమెరికన్ చట్టసభ్యులు తీవ్రంగా విమర్శించారు. ప్రతినిధుల సభలో భారతీయ మూలాలున్న నేత రో ఖన్నా, ఇది చట్టబద్ధంగా వలస వచ్చిన వారి పిల్లల పౌరసత్వ హక్కును సైతం లంకించుకుంటుంది. జన్మతః పౌరసత్వం రాజ్యాంగంలో హామీ ఇచ్చిన హక్కు. దీని కోసం గట్టిగా పోరాడతాం, అని తెలిపారు. ప్రతినిధుల సభలో మరో భారతీయ మూలాలున్న నేత ప్రమీలా జయపాల్ ఆగ్రహంగా, ట్రంప్ ఉత్తర్వు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనది. అమల్లోకి వస్తే దేశ చట్టాలను, రాజ్యాంగ నియమాలను అవమానించినట్లే, పేర్కొన్నారు.

### న్యాయపోరాటం కొనసాగుతోంది

ట్రంప్ ఉత్తర్వును వ్యతిరేకిస్తూ 22 రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. అమెరికాలో పుట్టిన వారికి పౌరసత్వం లభించాలనే రాజ్యాంగ నిబంధనలను న్యాయవాదులు వాదించారు. సియాటెల్ కోర్టులో జడ్జి జాన్ కాఫ్నర్ ఆ ఉత్తర్వును తాత్కాలికంగా నిలిపివేయడం ట్రంప్ పాలనకు తొలి పోటీగా నిలిచింది. తాజాగా ట్రంప్ మాట్లాడుతూ, మా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ను కాపాడేందుకు దశలవారీగా న్యాయ పోరాటం చేస్తాం, అని ప్రకటించారు.
అమెరికాలో సిజేరియన్ ఆపరేషన్ కోసం బారులు తీరుతున్న భారతీయ గర్భిణులు ఆమె నిండు గర్భిణీ. ఎన్నో కలలతో సప్త సముద్రాలు దాటి అమెరికా చేరి, పర్మినెంట్ సిటిజన్షిప్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో, తమ బిడ్డ అమెరికాలో పుట్టి పౌరసత్వం పొందుతాడని ఆశపడింది. కానీ, ట్రంప్ తీసుకున్న పౌరసత్వ మార్పులు ఆశలన్నింటికీ దెబ్బతీశాయి. వందేళ్లుగా అమలులో ఉన్న పుట్టుకతో పౌరసత్వం విధానాన్ని ట్రంప్ రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇచ్చారు. ఫిబ్రవరి 20 తర్వాత పుట్టిన పిల్లలకు పౌరసత్వం ఇవ్వరని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, విదేశీయులలో, ముఖ్యంగా గర్భిణీ తల్లుల్లో ఆందోళనలు పెరిగాయి. ఫిబ్రవరి 20కు ముందే పిల్లలను కనడానికి దంపతులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ, సిజేరియన్ కోసం ఒత్తిడి తెస్తున్నారు. వైద్యులు ముందస్తు సిజేరియన్ వల్ల పిల్లల ఆరోగ్యంపై వచ్చే నష్టాలను హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులు, శారీరక భాగాలు సరిగా ఎదగకపోవడం, తక్కువ బరువు వంటి సమస్యలు కలగొచ్చని చెబుతున్నారు. పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యం పౌరసత్వానికంటే ముఖ్యమని తల్లిదండ్రులను జాగ్రత్తం చేస్తున్నారు.

# కేజ్రీవాల్ను చంపేందుకు కుట్ర : ఆప్ తీవ్ర ఆరోపణలు



న్యూఢిల్లీ: మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ను చంపేందుకు కేంద్రం, ఢిల్లీ పోలీసులు కుట్రపన్నారని ఆప్ ముఖ్యమంత్రులు అతిషి, భగవంత్ మాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రులిద్దరూ మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు అరవింద్ కేజ్రీవాల్ను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పంజాబ్ పోలీసులు కేజ్రీవాల్కు అందించిన భద్రతను ఉపసంహరించుకున్న తర్వాత ఈ ఆరోపణలు వెల్లువెత్తాయి. అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఢిల్లీ పోలీసులు.. దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నా కళ్లు మూసుకున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్కు భద్రత కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి పార్టీ లేఖ రాసిందని అతిషి తెలిపారు.

## తిరుమలలో కాలం చెల్లిన విశ్రాంతి భవనాలు పునర్ నిర్మాణం



తిరుమల : తిరుమలలో కాలం చెల్లిన విశ్రాంతి గృహాల స్థానంలో పునర్ నిర్మాణాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.తిరుమలలో శుక్రవారం అదనపు ఈఓ శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి సుదర్శన్, గోవర్ధన్, కళ్యాణి, సి-టైప్ క్వార్టర్లు, పద్మావతి ప్రాంతంలోని కొన్ని ప్రదేశాలను అధికారులతో కలిసి విశ్రాంతి గృహాల తాజా పరిస్థితిని పరిశీలించారు.సాధారణ భక్తుల సౌకర్యార్థం సదరు ప్రదేశాలలో విశ్రాంతి గృహాలను పునర్ నిర్మించడానికి నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలని సీఈ శ్రీ సత్యనారాయణను ఆదేశించారు.
పరిశీలనలో గుర్తించబడిన సమస్యలు: సదరు విశ్రాంతి గృహాలన్నీ 6 దశాబ్దాల క్రితం నిర్మించడంతో వర్షాకాలంలో లీకేజీలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. సరైన పార్కింగ్ సదుపాయాలు, విశాల స్థలం లేవు. భవన నిర్మాణాలు పాత పద్ధతిలో నిర్మించడం మూలంగా భవనాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. పాత భవణాలలో లీకేజీలు, అపరిశుభ్రత, పార్కింగ్ తదితల అంశాలపై భక్తుల నుండి క్రమం తప్పకుండా టిటిడికి ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా భవణాలను పునర్

# దావోస్ ప్రతిపాదనలుపై సీఎం చంద్రబాబు ఫోకస్

● త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు ● పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలు



అమరావతి : దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందు కు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## 3 రోజుల్లో 500 మందికి పైగా

# అక్రమ వలసదారుల అరెస్టు..

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో అధికారులు చర్యలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజుల్లోనే అక్రమ వలసదారులపై ఆ దేశ అధికారులు చర్యలు ప్రారంభించారు. మూడు రోజులలోనే పెద్ద సంఖ్యలో వలసదారులును అరెస్ట్ చేయడం, బహిష్కరించడం చేశారు. వివరాలు.. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ క్రమంలోనే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. దీంతో అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, వందలాది మందిని బహిష్కరించారని వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ పరిపాలన 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరిలో అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డీ అరగువా ముఠాకు చెందిన నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమ వ్యక్తులను అరెస్టు చేసింది అని కరోలిన్ లీవిట్ ఒక ఆన్లైన్ పోస్ట్లో తెలిపారు. ట్రంప్ పరిపాలన వందలాది మంది అక్రమ వలసదారులను సైనిక విమానం ద్వారా కూడా బహిష్కరించింది. చరిత్రలో అతిపెద్ద భారీ బహిష్కరణ ఆపరేషన్ బాగా జరుగుతోంది అని చెప్పారు. ఇక, అమెరికా ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లను, వారు చేసిన నేరాలతో కూడిన జాబితాను వైట్ హౌస్ విడుదల చేసింది. ఇక, అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. అందులో దండయాత్ర నుంచి అమెరికన్ ప్రజలను రక్షించడం అనే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేయడం కూడా ఉంది. గత నాలుగు సంవత్సరాలలో అమెరికా అపూర్వమైన అక్రమ వలసలను చూసిందని ఆ ఉత్తర్వు పేర్కొంది. లక్షలాది మంది అక్రమ వలసదారులు మన సరిహద్దులను దాటారు లేదా వాణిజ్య విమానాలలో నేరుగా అమెరికాలోకి ఎగరడానికి అనుమతించబడ్డారు. అమెరికన్ కమ్యూనిటీలలో స్థిరపడటానికి అనుమతించబడ్డారు. ఇది చాలా కాలంగా ఉన్న సమాఖ్య చట్టాలను ఉల్లంఘిస్తోంది అని ఉత్తర్వు పేర్కొంది. యూనైటెడ్ స్టేట్స్లో చట్టవిరుద్ధంగా ఉన్న విదేశీయులలో చాలామంది జాతీయ భద్రత, ప్రజా భద్రతకు గణనీయమైన ముప్పులను కలిగిస్తున్నారని.. అమాయక అమెరికన్లపై నీచమైన,దారుణమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆ ఉత్తర్వులో పొందుపరిచారు.

# ఖతార్లో జంతువులు నమోదు తప్పనిసరి..

## మూడేళ్ల జైలు శిక్ష..!!



దోహా, ఖతార్: ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకొని ఖతార్లో మంత్రిత్వ శాఖలు ప్రమాదకరమైన జంతువులు, జీవుల సర్వే చేపట్టాయి. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో పర్యావరణం, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఈ సర్వే.. చట్టం నెం. (10) ఆఫ్ 2019 ప్రమాదకరమైన జంతువులు, జీవులను నియంత్రించనుంది. సర్వే నేపథ్యంలో పర్యావరణ మంత్రిత్వ శాఖ గుర్తించిన జంతువులు, జీవుల యజమానులు సంబంధిత ఫారమ్ ద్వారా నమోదు చేసుకోవాలని ఇమెయిల్ ద్వారా అప్లికేషన్లను సమర్పించాలని సూచించింది. రిజిస్ట్రేషన్ను పూర్తి చేయడానికి చివరి తేదీ ఏప్రిల్ 22గా పేర్కొంది. అధికారుల నుండి లైసెన్స్ లేని జంతువులు, జీవులను కలిగిఉండటం నేరంగా పరిగణించబడుతుందని, చట్టం ప్రకారం శిక్షార్హమని మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. చట్టంలోని ఆర్టికల్ (8) ప్రకారం.. మూడు సంవత్సరాల వరకు జైలుశిక్ష, క్యూఆర్100,000వరకు జరిమానాలు విధిస్తామని తెలిపారు.


# 17 మతపరమైన ప్రదేశాల్లో మద్యంపై నిషేధం

## మధ్యప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయం



భోపాల్: మతపరమైన ప్రదేశాల్లో మద్యంపై నిషేధం విధిస్తూ మధ్యప్రదేశ్ మంత్రివర్గం శుక్రవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ నిర్ణయం కూడా అమలవుతుంది. మహేశ్వర్లో జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించారు.
లిక్కర్ బ్యాన్ ఎక్కడెక్కడంటే..: అధికారిక సమాచారం ప్రకారం, 1 నగర నిగమ్, 6 నగర్ పాలిక, 5 నగర్ పరిషత్, రూరల్ పంచాయతీల్లో మద్యంపై నిషేధం విధించారు. వీటిలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, బాందక్పూర్, మైహర్, సల్కాన్పూర్, లింగ, దితియా, మండలేశ్వర్, మహేశ్వర్, మాండసౌర్, అమర్కంటక్, మాండ్లా (నర్మదా ఘాట్), ముల్తాయ్, కుండల్పూర్, చిత్రకూట్, బర్మన్, పన్నా ఉన్నాయి. వీటికి మత ప్రాధాన్యత కలిగిన ప్రదేశాలుగా మంచి పేరుంది.
ఉజ్జయిని, ఓంకారేశ్వర్లు జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధి చెందగా, మైహర్ ప్రముఖ శక్తిపీఠంగా ఉంది. నర్మదా నది పుట్టుక ప్రాంతం అమర్కంటక్. మధ్యప్రదేశ్లో కృష్ణ భగవానుడు, శ్రీరాముడు ఎక్కడెక్కడ అడుగుపెట్టారో అక్కడ ఈ మద్యం అమ్మకాలపై నిషేధం విధించినట్లు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో క్రమంగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసే దిశగా తొలుత 17 సిటీల్లో మద్యం దుకాణాలను మూసేస్తున్నట్టు చెప్పారు. వీటిని వేరేచోటుకు తరలించేది లేదని, శాశ్వతంగా మతపడతాయని వివరించారు.

# కత్తిపోట్లతో పట్టు సడలింది... సైఫ్ వాంగ్మూలం



ముంబై: జనవరి 16వ తేదీ తెల్లవారు జామున 2.30 గంటలకు తన నివాసంలోకి దుండగుడు చొరబడటం, అప్పటి దాడి ఘటనపై సైఫ్ అలీఖాన్ పోలీసులకు వాంగూల్మం ఇచ్చారు. ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే దాడికి పాల్పడిన 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ను ముంబై పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సైఫ్ ఇంట్లో పలు చోట్ల కనుగొన్న ఫింగర్ ప్రింట్లు, షరీఫుల్ వేలిముద్రలు సరిపోయినట్టు గుర్తించారు. డక్ట్ పైప్, సైఫ్ కుమారుడు జహంగీర్ బెడ్రూమ్ డోర్ హ్యాండిల్ వద్ద ఫింగర్ ప్రింట్లను పోలీసులు సేకరించారు. శుక్రవారంనాడు సైఫ్ అలీ వాంగ్మూలాన్ని బాంద్రా పోలీసులు రికార్డు చేశారు. సద్గురు శరణ్ నివాసంలోని 11వ ఫ్లోర్లో జరిగిన ఘటన, దుండగుడి దాడి నుంచి తన కుమారుడు, సిబ్బందిని కాపాడేందుకు తాను చేసిన ప్రయత్నం, ఏవిధంగా గాయపడింది సైఫ్ వివరించారు. జహంగీర్ ఏడువు, కేర్టేకర్ ఫిలిప్ గట్టిగా కేకలు వేయడంతో తాను గదినుంచి బయటకు వచ్చినట్టు చెప్పారు. "నేను, కరీనా గదిలో ఉన్నాం. ఫిలిప్పే ఆగంతకుడు దాడి చేయడం చూశాను. దాంతో నేను అతనిపై పడి గట్టిగా పట్టుకున్నాను. అతను పరారయ్యేందుకు నా వీపు, మెడ, చేతులతో కత్తితో పొడిచాడు. దాంతో నా పట్టు సడలింది. అతన్ని ఎలాగైనా గదిలో బందించాలని తీవ్రంగా ప్రయత్నించాను" అని సైఫ్ పోలీసులకు తెలిపారు. తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో దాడి జరిగినట్టు ఆయన చెప్పారు. కాగా, ఘటన అనంతరం సైఫ్ కుమారులు ఇబ్రహిం, తైమూర్లు సైఫ్ను ఆటోలో ఆసుపత్రికి తీసుకువెళ్లినట్టు పోలీసులు వెల్లడించారు. షెహజాద్ ఏడు నెలల క్రితమే బంగ్లాదేశ్ నుంచి భారత్లోకి అక్రమంగా ప్రవేశించాడని, ముంబై రాకముందు, పశ్చిమబెంగాల్లో ఆధార్ డాక్యుమెంట్తో సిమ్ సంపాదించాడని తెలిపారు. విజయ్ దాసుగా తన పేరు మార్చుకున్నాడని చెబుతున్నారు. అయితే, షెహజాద్ న్యాయవాది మాత్రం పోలీసుల వాదనను తోసిపుచ్చారు. ఏడేళ్ల నుంచి నిందితుడు ముంబైలోనే తన కుటుంబ సభ్యులతో ఉంటున్నట్టు చెప్పారు.

# తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల సమీకరణలో పారదర్శకతను ప్రదర్శించాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల అంశాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్ అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు రూ. 1.7 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలపై హర్షం వ్యక్తం చేసినప్పటికీ, గత సంవత్సరం డబ్ల్యు ఈ ఎఫ్ సదస్సులో హామీ ఇవ్వబడిన పెట్టుబడుల స్థితిని వివరించేలా శ్వేతపత్రం విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను చాటుకోవాలన్నారు. గత సంవత్సరం డబ్ల్యుఈఎఫ్ సదస్సులో ప్రభుత్వం రూ. 48,000 కోట్ల పెట్టుబడులపై హామీ ఇచ్చింది. కానీ, ఆ ఒప్పందాల్లో ఎన్ని అమలు దశకు చేరుకున్నాయో ఇంతవరకు స్పష్టం చేయలేదు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు, గణాంకాలు తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత. ఇప్పటికైనా వాస్తవాలను తెలియజేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడుల హామీలు ఇవ్వడమే సరిపోదు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలి. ఒప్పందాలు సాధారణంగా ప్రణాళికలకే పరిమితమతమయ్యాయి. వాటిలో అనేకం అమలుకు చేరుకోలేదు. గతంలో ఇచ్చిన పెట్టుబడుల హామీల ఫలితాలను వివరించే పారదర్శకమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి.

ఇది ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వం పారదర్శకతను మెరుగుపరుస్తుందన్నారు. ప్రభుత్వం పెట్టుబడుల గణాంకాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చి గత డబ్ల్యు ఎఫ్ హామీలపై సమగ్ర నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలకు నిజమైన పెట్టుబడులను ఆకర్షించే, అవకాశాలను సృష్టించే ప్రయత్నాల కోసం మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# వైసీపీకి సాయిరెడ్డి గుడ్‌బై!



● రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన ● తనపై ఎలాంటి వత్తిడి లేదని వివరణ ● నేడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసే అవకాశం ● మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరు ● అదే బాటలో మరో ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి? ● త్వరలోనే పార్టీకి, పదవికి రాజీనామా చేసే యోచన ● అధినేత లండన్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంపీల నిర్ణయం ● ఊహించని షాక్‌లతో పార్టీ శ్రేణులలో అయోమయం

న్యూఢిల్లీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఇకపై రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. శనివారం(జనవరి 25) రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని, వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించడం లేదన్నారు. డబ్బు ఆశించి రాజీనామా చేయడం లేదన్న విజయసాయిరెడ్డి, ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం అంటూ పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు విజయసాయిరెడ్డి. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు కృతజ్ఞుడిని అని పేర్కొన్నారు. జగన్‌కు మంచి జరగాలని కోరుకుంటున్నానన్నారు. ఇక పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానన పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తెలుగుదేశం పార్టీతో రాజకీయంగా విభేదించానన్న విజయసాయిరెడ్డి, చంద్రబాబు కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవన్నారు. పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందన్నారు. భవిష్యత్తు వ్యవసాయం అన్న విజయసాయిరెడ్డి, సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాదు చంద్రబాబుతో తనకు వైరం లేదని, పవన్ కళ్యాణ్ తో తన స్నేహం ఎప్పటికీ కొనసాగుతుందని విజయసాయిరెడ్డి చెప్పడం విశేషం.అంతేకాదు జగన్ విదేశాలలో ఉన్నప్పుడే రాజీనామా ప్రకటించడం కొసమెరుపు. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని ప్రచారం సాగుతున్న క్రమంలో నేరుగా నెంబర్ 2 స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేయడంపై పార్టీ క్యాడర్ సైతం నివ్వెర పోయింది. ఏదో బలమైన కారణం తోనే విజయ్ సాయి రెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారని, మాజీ సీఎం జగన్ కు విజయసాయి రెడ్డికి విభేదాలు తారాస్థాయికి చేరాయని కూడ ప్రస్తుతం పొలిటికల్ టాక్ నడుస్తోంది. చాలా కాలం పాటు జగన్ వెన్నంటి ఉన్న నాయకులైన మోపిదేవి, బీద మస్తాన్రావు, గొల్ల బాబూరావు తదితర నేతలు పార్టీ వీడారు. వీరిలో మస్తన్‌రావు, మోపిదేవి పసుపు కండువా కప్పుకోగా, అనూహ్యంగా రాజ్యసభ సభ్యత్వం దక్కించుకున్న ఆర్ కృష్ణయ్య పదవీ కాలం ఉన్నప్పుడే రాజీనామా చేసి కాషాయ కండువా కప్పుకుని తన కుర్చీని తిరిగి దక్కించుకున్నారు. దీంతోవైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యులు చివరకు రాజ్యసభలో విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, అయోధ్యరామిరెడ్డితో సహా ఏడుగురు సభ్యులున్నారు. మరోవైపు వైసిపి కి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి రాజీనామా చేస్తున్నట్టు తెలుస్తోంది. "ఈ రోజుల్లో రాజకీయ పార్టీని నడిపించడం అంటే తమాషా కాదు. చాలా కష్టంగా ఉందని ప్రకటించి మూడు నెలలు కాకముందే గత కొంత కాలంగా తీవ్ర వత్తిడి ఎదుర్కొంటున్న ఆయన పార్టీ లో ఇక ఉండి సాధించేది ఏదీ లేదని, ఇక రాజకీయ సన్యాసమే బెటరన్న అభిప్రాయాన్ని సన్ని హితుల వద్ద వ్యక్తం చేసినట్టు తెలియవచ్చింది. దీంతో వైసిపి బలం మరింత పడిపోయే ఆస్కారం ఉందన్న రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. వీళ్లిద్దరు రాజీనామా చేస్తే కూటమి పార్టీలకే రాజ్యసభ సీట్లు దక్కనున్నాయన్నది వాస్తవం. అలాగే పార్టీ నుంచి పోతున్నావారితో పాటు మరికొంత మంది పార్టీ వీడుతారని గాసిప్స్ వినిపిస్తున్నాయి. అయితే పార్టీలోని కొందరు పెద్దలు అప్రమత్తమయ్యారు. పార్టీ నుంచి పోతున్నారని ప్రచారం జరుగుతున్న వారంతా ఖండించాలని వైసీపీ అధిష్ఠానం సూచించిందని తెలుస్తోంది. మొత్తం మీద ఏ కారణంతో విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారో కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని దెబ్బ కొట్టారని చెప్పవచ్చు. ఇంతకు విజయసాయిరెడ్డి ముున్ముందు రైతన్న అవతారంలో మనకు కనిపిస్తారా? లేక తన రాజకీయ చక్రవ్యూహం ప్రదర్శించి మళ్లీ రాజకీయాల్లో జెండా పాతేస్తారా అన్నది ముున్ముందు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ అంటే అభివృద్ధి.. సంక్షేమం

● 7లక్షల కోట్లు అప్పు చేసిన కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం
● మా పాలనలో తెలంగాణకు లక్షా 78 వేల కోట్ల పెట్టుబడులు
● కళ్లు ఉండి చూడలేని పార్టీ ప్రతిపక్షం
● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రాష్ట్రానికి ఏడాది కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ లక్ష 78 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పెట్టుబడులకు కేరాఫ్ తెలంగాణ గా మారిందన్నారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని, గతంలో పెట్టుబడి పెట్టిన కంపెనీలు పనులు కూడా ప్రారంభించాయన్నారు. ఫోర్త్ సిటీ లోకి పెట్టుబడులు రాబోతున్నాయి.. గేమ్ ఛేంజర్ గా తెలంగాణ మారబోతోందని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి సంక్షేమమని, 7 లక్షల కోట్లు అప్పు చేసిన కేసీఆర్ ఫాం హౌస్ కి పరిమితం అయ్యారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వచ్చిన పెట్టుబడులు 25 వేల కోట్లే అని, రెండేళ్లలోనే లక్ష 78 వేల కోట్లు తెచ్చింది మా ప్రభుత్వమని ఆయన ఉద్ఘాటించారు. కళ్లు ఉండి చూడలేని పార్టీ ప్రతిపక్షం అని ఆయన మండిపడ్డారు. టాన్ చెరు వ్యవహారంపై మూడు రోజుల్లో క్లారిటీ వస్తుందని, పార్టీ కార్యకర్తల పై కేసులు పెట్టే అంశం పైనా కమిటీ పరిశీలిస్తుందన్నారు. మహిపాల్ రెడ్డి వ్యాఖ్యల పైనా కమిటీ పరిశీలిస్తుందని ఆయన వెల్లడించారు. పఠాన్ చెరులో కొత్త పాత నాయకుల మధ్య ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని, గ్రామ సభలకు విషయంలో అపోహలు వద్దని ఆయన స్పష్టం చేశారు. నిజమైన పేద వారికే లబ్ది కావాలనేది ప్రభుత్వం ఉద్దేశమని, యూత్ కాంగ్రెస్ గొడవ లో ఉన్న వారందరికి షోకాజు లు ఇచ్చామన్నారు. ఖచ్చితంగా తగిన చర్యలు ఉంటాయని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక పైన కసరత్తు మొదలైందన్నారు. లిస్ట్ రెడీ చేసి హై కమాండ్ కి పంపిస్తాము.. త్వరలో అభ్యర్థి ప్రకటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే బుధవారం నుండి మంత్రుల ముఖాముఖి ఉంటుందని, బిజీ షెడ్యూల్ వల్ల కొన్ని రోజులు గ్యాప్ వచ్చింది అంతే అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# సీఐడీకి కిడ్నీ రాకెట్ కేసు



● మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం ● కేసు పూర్వపరాలను సమీక్షించిన మంత్రి
● తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని సూచన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉందన్నారు. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారన్నారు. అలకనంద హాస్పిటల్‌లో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు.అలకనంద హాస్పిటల్‌ను సీజ్ చేశామని, హాస్పిటల్ ఓనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి వివరించారు. ఈ కేసులో లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదన్నారు.ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు. కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలన్నారు. పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీకి అప్పగించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇలాంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలన్నారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను గుర్తు చేసిన మంత్రి, ఆ దిశగా కూడా ఎంక్వైరీ జరిపించాలని ఆదేశించారు.

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరుగుతున్న శస్త్ర చికిత్సలపై నిఘా ఉంచాలన్నారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనుమతుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో జరుగుతున్న ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్లపై ఆడిట్ నిర్వహించాలని గతంలో మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# జాతీయ స్థాయిలో కులగణన కాంగ్రెస్‌తోనే సాధ్యం

● కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులదే కీలక పాత్ర
● సదర్‌ను రాష్ట్రపండుగగా గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ● అఖిల భారత యాదవ మహాసభ నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జాతీయ స్థాయిలో కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. ఇటీవల జైపూర్ లో జరిగిన అఖిల భాతర యాదవ మహాసభ జాతీయ కార్యకవర్గ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి నూతన అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత తొలిసారి శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యాదవులు కీలక పాత్ర పోషించారని అన్నారు. రాబోయే జనగణనలో కులగణన కోసం జాతీయ స్థాయిలో చర్చించేందుకు కృషి చేస్తానని అన్నారు. అయితే జాతీయ స్థాయిలో కులగణన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రవీంద్రనాథ్ అభిప్రాయపడ్డారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలో యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్. సోం ప్రకాష్ యాదవ్ , జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్, నియామక పత్రాన్ని విడుదల చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ న్యాయకత్వం తనపై నమ్మకం ఉంచి, గురుతర బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి కీ.శే. చింతల లక్ష్మణ్ యాదవ్



అఖిల భారత యాదవ మహాసభకు చేసిన సేవలే స్ఫూర్తిగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు రావడం జరిగింది చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా, కోకపేట్ శ్రీ కృష్ణ యాదవ్ భవాన్ ట్రస్ట్ ఛైర్మన్ గా పనిచేసిన అనుభవంతో మరింత సమర్ధవంతంగా పని చేస్తానని అన్నారు. అలాగే దశాబ్ది కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాతీయ సంరక్షకులు బద్దుల బాబురావు యాదవ్ వంటి అనుభవజ్ఞులతో పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యప్తంగా ఉన్న యదవులను సంఘటిత పరిచి.. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. అలాగే.. సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంచలన విషయాలు బయటపెట్టిన ఎల్అండ్‌టీ

● మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై ఎల్అండ్‌టీ ప్రతినిధులను కాళేశ్వరం కమిషన్ విచారణ



తెలంగాణ బ్యూరో/ప్రతినిది: కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై కమిషన్ శుక్రవారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణకు హాజరైన ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను వెల్లడించారు. ఎల్ అండ్ టీ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ రాజు, వైస్ ఛైర్మన్ సురేష్, రజినీష్.. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ప్రాజెక్టు నిర్మాణం, నాణ్యత, బ్లాక్ సెవెన్ కుంగుబాటుపై కమిషన్ వరుస ప్రశ్నలు సంధించగా.. ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను బహిర్గతం చేశారు. నిర్మాణంలో నాణ్యత పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశామని ఎల్ అండ్ టి ప్రతినిధులు సమాధానమిచ్చారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్నారు. డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయని ప్రతినిధులు తెలిపారు. ఈ కాం ణంగానే ప్రాజెక్టు బ్లాకులు కుంగినట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు తలెత్తాయని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కమిషన్‌కు తెలిపారు. సమస్యలు పరి ష్కరించేందుకు తగిన డిజైన్స్ ఇవ్వాలని నీటిపారుదల శాఖను కోరామన్నారు. నాలుగేళ్లు అయినా నీటిపారుదల శాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. 2019 లోనే లోపాలను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదని ఎల్ అండ్ ప్రతినిధులు చెప్పారు. ప్రారంభం నుంచి కుంగే వరకు ఆనకట్ట ఎప్పుడూ ఖాళీగా లేదని పేర్కొన్నారు. సమస్యలు కొనసాగుతూనే వచ్చి ఆ ప్రభావం ఏడో బ్లాక్‌పై పడి ఉండ వచ్చన్న ఎల్ అండ్ టి ప్రతినిధులు చెప్పారు. ఇక మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఎలాంటి సబ్ కాంట్రాక్టులు ఇవ్వ లేదని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కాళేశ్వరం కమిషన్‌కు తెలిపారు. కాఫర్ డ్యామ్‌కి సంబంధించి ఎలాంటి అన దపు డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆనకట్ట పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా ఇచ్చారని.. డిఫెక్ట్ లయబిలిటీ గడువు కూడా పూర్తి అయ్యిందని ఎల్అండ్‌టీ ప్రతినిధులు తెలిపారు. అయితే, కుంగిన బ్లాక్‌ను రిపేర్ చేయొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా.. విభిన్న సమాధానాలు చెప్పారు ఎల్అండ్‌టి ప్రతినిధులు.

# భారతరత్న కర్పూరీ ఠాగూర్ జయంతి ఉత్సవాలు

● ఆయన అడుగు జాడల్లో యువత పయనించాలి
● రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ బీహార్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న అవార్డు గ్రహీత కర్పూర ఠాగూర్ యొక్క 101 జయంతిని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ రమేశ్ కోడిచెర్ల గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి శ్రీనివాస్ నాయి, బండ్లగూడ జాగిర్ అధ్యక్షులు ఎం ప్రభాకర్ నాయి ఉపాధ్యక్షులు ఎం నవీన్ ఎం శ్రీధర్నాయి ప్రధాన కార్యదర్శులు ఏం సుధాకర్ ఎం యాదేశ్ కోశాధికారి యం రాకేష్ యం మణికంఠ సంయుక్త కార్యదర్శిలు యం అనిల్ యం బాలు సలహాదారులు యం గురు యం విష్ణు సభ్యులు చేగురు రాజు యం సునీల్ యం బీం రావు కోటమరాజు యం సాయి ప్రభు యం శ్రీను యం శంకర్ యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారని శ్రీనివాస్ నాయీ పేర్కొన్నారు.

## మరికొన్ని గంటల్లో
# రైతుల ఖాతాల్లో నగదు

● రైతు భరోసా పథకానికి కావాల్సింది ఇవే



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. గతంలో ఈ పథకం అమలులో జరిగిన లోటు పాట్లను ప్రస్తుతం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఈ పథకం పక్కా పకడ్బందీగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులోభాగంగా.. జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు ముహూర్తం ఖారారు చేసింది. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి రూ. 6000 చొప్పున పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. వ్యవసాయ శాఖ అందించిన తాజా గణాంకాల ప్రకారం.. వర్షాకాలంలో 1.49 కోట్ల ఎకరాల్లో పంట సాగు అయినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఇక దాదాపు 3 లక్షల ఎకరాలకుపైగా భూములు సాగు యోగ్యం కాదని తేల్చి.. వాటి సర్వే నెంబర్లను సైతం ప్రభుత్వం బ్లాక్ చేసింది. ఇక రైతు భరోసా అమలుకు రూ.8900 కోట్లు నిధులు అవసరమవుతాయని ఇప్పటికే ప్రభుత్వానికి ఆర్థిక శాఖ నివేదిక అందించింది. ఈ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన రైతులకు వ్యవసాయ శాఖ సూచించింది. అందుకోసం అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలంది. 2025, జనవరి 01వ తేదీ తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొంది. దరఖాస్తుదారుడి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం చేసిన జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాన్ని క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాల్సి సూచించింది. అయితే గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్ నెంబర్ ఏమైనా మార్పులుంటే.. కొత్త బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఖాతాకు సంబంధించిన జిరాక్స్ కాఫీని.. దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి సమర్పించాల్సి ఉంటుంది. 2025, జనవరి 01 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్‌లో ఉన్న పట్టాదారుల డేటా.. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నుంచి పొందబడినదని.. డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. అయితే గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని వివరించింది.

### ములుగు జిల్లాలోని అటవీ శాఖ సంబంధిత సమస్యలపై మంత్రులు సురేఖ, సీతక్క ఫోకస్



ములుగు జిల్లాలో రోడ్ల నిర్మాణం, కరెంటు స్థంభాలకి సంబంధించి అటవీ అనుమతుల విషయంలో ఏర్పడిన ఇబ్బందులపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్కల నేతృత్వంలో జిల్లా కేంద్రంలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ మీటింగులో పీసీసీఫ్, డీఎఫ్ఓ ఇతర అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణం, ఎలక్ట్రిక్ స్థంభాలకి సంబంధించిన అంశాల్లో ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు మాకు తెలిపి సమస్యలను పరిష్కారం దిశగా వేగంగా అడుగులు వేయాలని సూచించారు.పనుల నిర్మాణంకు సంబంధించి తరచూ నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రులు సురేఖ, సీతక్కలు ఆదేశించారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఈ ఇన్‌ఫ్లూయెన్సర్లను ఏం చేయాలి?

● మరోమారు ఇన్‌ఫ్లూయెన్సర్లపై సజ్జనార్ ఫైర్
● సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సజ్జనార్ పోస్ట్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీ ఎమ్‌డిగా పనిచేస్తున్న విసీ సజ్జనార్ సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలపై సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఆయన విశేషాలను షేర్ చేస్తూ యాక్టివ్ గా ఉంటారు. ముఖ్యంగా ప్రజలలో బెట్టింగ్ యాప్స్ పై అవగహన కోసమై పలు కీలక పోస్టులను చేస్తూ ఉంటారు. బెట్టింగ్ యాప్స్ వల్ల జీవితంలో నాశనం చేసుకోవద్దని ఆయన పలుమార్లు హెచ్చరించారు. బెట్టింగ్ యాప్స్ మాయలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెబుతూనే.. మరోవైపు సోషల్ మీడియా ఇన్?ఫ్లూయెన్సర్లకు వార్నింగ్ ఇస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రముఖ ట్రావెలింగ్ ఇన్?ఫ్లూయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్ కు సంబంధించిన ఓ వీడియోని షేర్ చేస్తూ మరోమారు బెట్టింగ్ యాప్స్ సంబంధించి సూచనలు చేశారు. తాజాగా ఆయన షేర్ చేసిన వీడియోను ఉద్దేశించి.. చూశారా.. వస్తువులను కొనడం ఎంత సులువో, అలా షాప్ కి వెళ్లి.. అక్కడే బెట్టింగ్ పెట్టి.. వచ్చిన లాభంతోనచ్చిన వస్తువును ఇట్టే కొనుక్కోవచ్చు అంట అని తెలుపుతూ ఫైర్ అయ్యారు. ఇంతకన్నా దిక్కుమాలినతనం ఏమైనా ఉంటుందా.. చెప్పండి?, ఒకవైపు ఆన్ లైన్ బెట్టింగ్ భూతం అనేక మంది ప్రాణాలను తీస్తుంటే.. తమకేం పట్టనట్టుగా స్వలాభం కోసం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఇలాంటి చిత్రవిచిత్ర వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. మాకు ఫాలోవర్లు ఎక్కువ ఉన్నారు.. ప్రమోషన్ల పేరుతో డబ్బు కోసం ఏమైనా చేస్తామనే పెడ ధోరణి సరైంది కాదని ఆయన అన్నారు. స్వార్థం కోసం బెట్టింగ్ పేరుతో సోషల్ మీడియాలో ఇలాంటి మాయగాళ్ళు వదిలే వీడియోలను నమ్మి.. బెట్టింగ్ కూపంలో పడకండి అంటూ మరోమారు ఆయన ప్రజలకు బెట్టింగ్ యాప్స్ పై అవగహన ఇచ్చారు.

# మంత్రి ఉత్తమ్ కాన్వాయ్‌కి ప్రమాదం

● భారీగా దెబ్బతిన్న వాహనాలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాలకు ఘోర ప్రమాదం జరిగింది. నేడు మంత్రి హుజూర్‌నగర్ నుండి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళ్తున్న కాన్వాయ్ లోని వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో 15 కార్ల ముందు భాగాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. నల్గొండ జిల్లా గరిడేపల్లి వద్ద ఉత్తమ కుమార్ రెడ్డి కాన్వాయ్ వెంట వెలుతున్న కాంగ్రెస్ నేతల వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. మంత్రి ఉరుసుకు వస్తున్నాడన్న కారణంతో ఆయన అభిమానులు భారీగా కాన్వాయ్ ని ఏర్పాటు చేశారు. గరిడేపల్లి వద్దకు చేరుకున్న తర్వాత కాన్వాయ్ లోని ఒక వాహనం సడన్ గా బ్రేక్ చేయడంతో వెనుక వస్తున్న వాహనాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనతో మొత్తం 15కు పైగా వాహనాల ముందు, వెనుక భాగాలు బాగా డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కానీ, ప్రాణహాని జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి కోసం వెళ్తున్న అభిమానుల అతి ఉత్సాహం, వాహనాల వేగం ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# గ్రామసభలో ఉద్రిక్తత.. ఎమ్మెల్యేపై టమాటాలతో దాడి

● కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ
● ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టమాటాలను విసిరిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కమలాపూర్ గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సభ కాంగ్రెస్ , బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణకు దారితీసింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లిస్ట్‌పై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమయంలో కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. "మీ హయాంలో ఏమి చేయలేదని, మా ప్రభుత్వం అన్ని చేస్తోంది" అని కాంగ్రెస్ నాయకులు అనడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టమాటాలు విసిరారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకుల దాడికి ప్రతిగా బిఆర్ఎస్ కార్యకర్తలు కుర్చీలు విసరడం ప్రారం భించారు. ఇరువర్గాలు ఒకదానికొకటి నినాదాలు చేస్తూ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. ఈ ఘర్షణతో గ్రామ సభ పూర్తిగా అస్తవ్యస్తం అయ్యింది. ఇక విషయాన్ని తెలుసుకున్న తర్వాత ఘటన స్థలానికి భారీగా పోలీసులు మోహరించారు.

# తల రాతని మార్చే ఓటు హక్కు



## నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

**మన ప్రజాస్వామ్యంలో ఓటు కు వున్న విలువ గొప్పగా ఉంది.కాని ఓటర్లు ఆయా రాజకీయ నాయకులు,పార్టీల ప్రలోభమూలకు లోను అయి ఓటును అమ్ముకునే ధుస్తితి మనకు దాపురించింది.ఓటు కి నోటు,నోటు కు కోటు అనే విధంగా రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ ఓటర్లను కొంటూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ వున్నారు. ప్రజాస్వామ్యంలో మాత్రమే భావస్వేచ్ఛకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా విద్యార్థులు,యువత, విద్యాధికులు ఓటు హక్కును వినియోగించుకోవాలి. అధికశాతం గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ప్రాంత ప్రజలు, యువత ఓటు హక్కును వినియోగించుకో వడం లేదు. . ఇవన్నీ%ౌ%.. దేశానికి మంచి నాయకులను, మంచి పాలనను అందిస్తున్నాయా? అని విశ్లేషించే ముందు భారతీయ మొట్ట మొదటి ఓటరు గురించి ఓటరు దినోత్సవం నాడు ఒకసారి తెల్సుకుందాం**

ఓటు వేయాలా ? వొద్దా అని ఆలోచించొద్దు%ౌ%..అవి "ఎన్నిక"లు. అని అన్నారు ఒక ప్రఖ్యాత వక్త. " ఓటు అనేది ప్రతీ పౌరుడి హక్కు. మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడే బాధ్యత మనదే" అని హిల్లరీ క్లింటన్ చెప్తారు. బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తిని పొంది, సొంత రాజ్యాంగాన్ని జాతికి అంకితం ఇచ్చుకున్న తరువాత 1951 ప్రజల పాతినిధ్య చట్టం నుండి ఓటు హక్కును మనకు అందించారు. మనదేశం లో 1950 నుండి ఎన్నికల సంఘం ఏర్పాటయింది. దేశ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటుహక్కును కల్పించారు. ఓటు ద్వారా తమను పరిపాలించే నాయకులను పౌరులు ఎన్నుకునే ప్రక్రియే "ఎన్నికలు". దీనిలో ఓటు వేసే పౌరులనే "ఓటర్లు" అనడం పరిపాటి. 1951 నుండి ఎన్నో సార్లు ఎలక్షన్స్ జరిగాయి. 2011 నుండి మాత్రమే మనదేశం లో "ఓటరు దినోత్సవం" జరుపుకుంటున్నాము. 2011 జనవరి 25, అప్పటి మన దేశ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు వినియోగాన్ని, ఓటు యొక్క విలువను, ప్రాముఖ్యతను, ఓటు పొందే క్రమాన్ని ప్రజలలో అవగాహన తీసుకురావడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం. నేడు 13 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు వేయాల్సిన భాధ్యతను గుర్తు చేసుకుంటూ...

### 18 ఏళ్లు వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటరు గా గుర్తింపు

జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటరు గా గుర్తింపు పొందాలి. " ఓటరు గా గర్వపడండి. ఓటు వేయడానికి సిద్ధమవ్వండి అని ఎన్నికల సంఘం నినాదమిస్తుంది. ఓటరుగా గర్వపడటం అంటే? చాణక్య నీతి శాస్త్రం ప్రకారం కోపం, గర్వం ఎవరికి ఎక్కువ గా ఉంటాయి అంటే.. నిజాయితీగా ఉండే మనుషులక అని చెప్తాడు. ఓటరు గర్వపడే లాగా ఉండాలి అంటే మరి నీతిగా ఓటు వేయాల్సిందే. "నీతి" గా ఓటు వేయడం అంటే ? ఈ రోజున దేశంలో కులానికి ఒక పార్టీ. మతానికి ఒక పార్టీ, భాషకు ఒక పార్టీ, ప్రాంతానికి ఒక పార్టీ, ఇలా వాట్సప్ గ్రూప్స్ మాదిరి పార్టీలు పెట్టుకుంటున్నారు

### కొంచం స్ఫూర్తిని పొందుదాం.

మనదేశ మొట్ట మొదటి ఓటరు శ్యామ్ శరన్ నేగి. 1917లో పుట్టి హిమాచల్ ప్రదేశ్ లో టీచర్ గా భాద్యతలు నిర్వహిస్తూ దేశానికి మొట్టమడటి సాటి జరిగిన జనరల్ ఎలక్షన్స్ లో ఓటు వేసిన నేగీ. 1917 లో పుట్టాడు. 1947 లో మనకి స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చిన 4 ఏళ్ల కి ఎలక్షన్స్ జరిగాయి. తను చనిపోయే నాటికి 2022 నవంబర్ 5 కి 34 సార్లు జరిగిన ఎలక్షన్స్ లో ఆయన ఓటు వేశారు. 105 సంవత్సరాల వయస్సులో కూడా. తన మొదటి ఓటు వేసే నాటికి ఆయన వయస్సు కూడా 34 సంవత్సరాలు కావడం గమనార్హం. కురు వృద్ద వయస్సులో కూడా ఓటు హక్కును వినియోగించుకున్న భారత దేశ విలువైన ఓటరు తను. ఓటు విలువ తెలిసిన పౌరుడు తను. 105 వయస్సులో కూడా ఓటు వేయాల్సిన అవసరం ఏముంది ప్రస్తుత దేశ పౌరులు ఓటుకు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి, పోటీ చేసిన అభ్యర్థి ఒకే కులస్తుడు ఐతోనో, ఇలా ఏదొక నజరానా ఉంటే తప్ప ఓటు వేయని దుస్తితి ఏర్పడింది. నీతిగా ఓటు వేయడం, నిస్వార్థం గా రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేసే నాయకులను ఎన్నుకోవడానికి మనం ఓటు వేస్తున్నామా?

"విలువ " వేలల్లో చూస్తున్న పౌరులు, కుల మత, లింగ, జాతి, ప్రాంత, భాష విభేదాలతో ఓటు వేసినంత కాలం కామన్ మాన్ గానే మిగిలిపోతాము. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల ఓటు శాతం తగ్గుతూ వుంది.మేధావులు దూరంగా వుంటూ వున్నారు. మనదేశంలో ఓటు వేయని వారు 40 శాతం ఉన్నారని, అది సున్నాకు రావాల్సిన అవసరం ఉంది. న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకంటే శక్తివంతమైన పాత్ర శాసనాలు తయారు చేసే పార్లమెంట్, అసెంబ్లీలది. ఉన్నత విలువలతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినది రాజకీయ నేతలే. అలాంటి నేతలను ఎన్నుకొనేది ఓటర్లే. అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రజా స్వామ్యం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజాస్వామ్యం అంటే 'ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలే ఎన్నుకొనే విధానంఅన్నారు. ప్రజాస్వామ్యం అనేది ఒక రాజకీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియ. ఇందులో ప్రజలు లేదా ఓటర్లు వేసే ఓటు వల్ల ఆ ప్రభు త్వాన్ని నిర్ణయిస్తారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పాటైంది. కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని 2011 జనవరి 25వ తేదీ నుండి నిర్వహి స్తోంది. 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ తెలియచేయడం, ఓటు ప్రాముఖ్య తను చెప్పేలా ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.

సరైన అవగాహన లేకపోవడం, నూరుశాతం పోలింగ్ సాధించే దిశగా ఎన్నికల సంఘం ఓటు ప్రాముఖ్యత, నమోదుపై ప్రతి సంవత్స రం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఓటుపై చైతన్యం తీసుకురావడం, యువతను ఓటు నమోదుకు ప్రోత్సహించేందుకు ప్రయత్నం చేస్తోంది. మంచి పాలకులను ఎన్నుకోవడానికి ఓటు అనేది ప్రజలకు అస్త్రం. ఎన్నికైన ప్రజాప్రతినిధులపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశాభివృద్ధికి సేవాభావం ఉన్న ప్రజాప్రతినిధులను స్వేచ్ఛగా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నది ఎన్నికల సంఘం ముఖ్యఉద్దేశం. ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం, గౌరవం ఉన్నాయి. ప్రజాస్వామ్యం ఎన్నికలపైనే ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల సంఘం కీలకపాత్ర పోషిస్తున్నది. ఏ రాజకీయ పార్టీకి తలవంచక స్వతంత్రంగా తన విధులను నిర్వర్తిస్తుంది.

### సమర్ధంగా ఎన్నికల సంఘాలు విధులు

కేంద్రస్థాయిలో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘాలు విధులను సమర్ధంగా నిర్వహిస్తున్నాయి. ప్రజాస్వామ్యం మనుగడ ఓటరుపై ఆధారపడి ఉన్నందున ఓటర్కు ప్రాధాన్యత పెరిగింది. రాజకీయ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో యువతను భాగస్వాములు చేయాలని ఓటు ప్రాముఖ్యతను వివరించేందుకు కేంద్రప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు అందిస్తుంది. ఓటు ప్రాముఖ్యత, కొత్త ఓటు నమోదు, చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తూ, అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుతోనే వార్డు సభ్యుల నుంచి రాష్ట్రపతి వరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. భారతదేశంలో 1952 సార్వత్రిక వయో జన ఓటు హక్కు వినియోగంలోకి వచ్చింది. ఇంతకు ముందు బ్యాలెట్ పేపర్ద్వారా ఓటు వేసేవారు. ప్రస్తుతం ప్రధాన ఎన్ని కల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు వినియోగిస్తు న్నారు. అంతేకాక మరింత పారదర్శకంగా ఉండటం కోసం, వివి పాట్లను కూడా ఏర్పాటు చేశారు. 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటు హక్కు పొందాలంటే దరఖాస్తు చేసుకోవాలి. ఓటు నమోదుకు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, జనన ధ్రువీకరణ లేదా పదవ తరగతి మెమోద్వారా బూత్ లెవెల్ అధికారులకు లేదా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి.








## ఓటు పొందండిలా...

ధ్రువపత్రాలు అందచేసిన 15 రోజుల్లో పొందుపర్చిన వివరాల ఆధారంగా పరిశీలించిన తర్వాత రెవెన్యూ అధికారులు ఓటరు కార్డును లబ్ధిదారులకు పోస్ట్ ద్వారా అందచేస్తారు. లేదా మీ సేవా కేంద్రాల నుంచి కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు. కొద్దీ ఆలస్యం అయిన ఓటర్ కార్డు చేతికి వస్తుంది. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రజాస్వామ్య పటిష్టత ఎన్నికలపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల చేతిలో దేశ భవిష్యత్తు నిర్ణయించేది ఓటర్లే. దేశంలో యువత బలం ఎక్కువగా ఉంది. కాబట్టి దేశ భవిష్యత్ దృష్ట్యా యువత ఓటు నమోదు చేసుకోవడంతోపాటు దానిని వినియోగించాలి. మనది ప్రజాస్వామ్యదేశమని, మన రాజ్యాంగం చాలా గొప్పదని, అనేక మతాలు, జాతులు, భాషలు, కులాలు ఉన్నా భిన్నత్వంలో ఉన్న గొప్పదేశం మనది. కాబట్టి ఓటు హక్కును కూడా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది.



### యువత, విద్యా ధికులు ఓటు హక్కు

ప్రజాస్వామ్యంలో మాత్రమే భావస్వేచ్ఛకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా యువత, విద్యా ధికులు ఓటు హక్కును వినియోగించుకోవాలి. అధికశాతంగ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ప్రాంత ప్రజలు, యువత ఓటు హక్కును విని యోగించుకుని రాజ్యాంగాన్ని గౌరవించుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. మనదేశంలో ఓటు వేయని వారు 30శాతం ఉన్నారని, అది సున్నాకు రావాల్సిన అవసరం ఉంది. న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలకంటే శక్తివంతమైన పాత్ర శాసనాలు తయారు చేసే పార్లమెంట్, అసెంబ్లీలది. ఉన్నత విలువలతో కూడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినది రాజకీయ నేతలే. అలాంటి నేతలను ఎన్నుకొనేది ఓటర్లే. ఆయా గ్రామాల్లో,పట్టణాల లోపంచాయతీ సిబ్బంది కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారితో ప్రతి చేయించి వారికి ఎపిక్ కార్డులు జారీచేస్తూ వున్నారు.

### రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే


వయోజనులైన ప్రతి వ్యక్తికీ ఎలాంటి బేధభావాలు లేకుండా ఓటు హక్కును కల్పించింది మన రాజ్యాంగం. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక, ఆర్థిక,సమానత్వాన్ని సాధించాలని, రాజ్యాం గ లక్ష్యం కూడా అదేనని, రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యు లకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చే స్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్ కు సమర్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం. దానిని సక్రమంగా ఉపయోగిద్దాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడు దాం. ప్రతి ఒక్కరు వివిధ ఎన్నికల సందర్భంగా తప్పక ఓటు హక్కును వినియోగించు కోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ కి కృషి చేయాలి. ఓటు హక్కు వినియోగం మీద ప్రజలను చ్యైతన్య%శీ% చేయాలి. ఆదార్ కార్డు తో ఓటును అనుసంధానం చేసేలా ఎన్నికల కమీషన్ కృషి చేయాలి. ప్రతీ ఒక్కరు తమ ఓటును ఒక్క ప్రదేశంలోనే వేసేలా చర్యలు తీసుకోవాలి. దొంగ ఓట్లను అరికట్టటానికి ఎన్నికల కమీషన్ కటిన చర్యలు తీసుకోవాలి. ఓటు హక్కు మన జన్మ హక్కు కావాలి. ఓటు వేయడం మన భాధ్యత. ఓటు హక్కు ని వినియోగించు కుందాం. ప్రజాస్వామ్య నీ కాపాడుకుంధాం. ఓటు హక్కు వినియోగించుకోని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయవద్దు.

**కామిడి సతీష్ రెడ్డీ , 9848445134.**



## 2011లో చట్టానికి ఆమోదం

2011 జనవరి 25రోజున అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్రమంత్రి మండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించిం ది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. కేంద్రప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటుహక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసే అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారు. దేశ అభివృద్ధికోసం నాయకులను ఎన్నుకోవడానికి ఓటు అనేది ఒక వజ్రాయుధం. భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు పాలకులను ఎన్నుకోవడమే ఓటు ముఖ్య ఉద్దేశం. ఓటు హక్కును సుమారు 20 నుంచి 30 శాతం ప్రజలు ప్రతి ఎన్నికల్లోనూ సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రధాన కారణం ఓటు ప్రాముఖ్యత, విలువ తెలియకపోవడం.






# పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో ‘వెంకటలచ్చిమి’

‘ఆర్ఎక్స్ 100’ సినిమాతో యూత్ గుండెల్లో సెగలురేపి, ‘మంగళవారం’ మూవీతో మనసు దోచుకున్న బ్యూటీ పాయల్ రాజ్‌పుత్.. ఈ సారి పాన్ ఇండియా సినిమాతో రాబోతోంది. 6 భాషల్లో ‘వెంకటలచ్చిమి’గా ఎంట్రీ ఇవ్వబోతోంది. రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మాతలుగా, డైరెక్టర్ ముని దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న ‘వెంకటలచ్చిమి’ మూవీ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ముని మాట్లాడుతూ.. “వెంకటలచ్చిమి’గా కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతారనిపించింది. పాన్ ఇండియా సినిమాగా తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో తెరకెక్కిస్తున్నాం. ట్రైబల్ గర్ల్ యాక్షన్ రివైంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించడం ఖాయం” అని అన్నారు. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ.. “మంగళవారం’ సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నాను. నచ్చక రిజెక్ట్ చేశాను. డైరెక్టర్ ముని ‘వెంకటలచ్చిమి’ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ సినిమా తర్వాత నా పేరు ‘వెంకటలచ్చిమి’గా స్థిరపడిపోతుందేమో అన్నంతగా బలమైన సబ్జెక్టు ఇది. నా కెరీర్‌కి నెక్స్‌ట్ లెవల్‌గా ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిలిచిపోతుందనే నమ్మకం ఉంది” అని అన్నారు.

# ‘8 వసంతాలు’ హార్ట్ వార్మింగ్ టీజర్ 1

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నే షనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది ‘మను’తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ ‘8 వసంతాలు’ను నిర్మిస్తున్నారు. MAD ఫేమ్ అనంతిక సనీల్‌కు మార్ ఈ మూవీలో హీరోయన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. కొత్తగా విడుదలైన టీజర్ విడిపోవడం వల్ల కలిగే బాధలతో వున్న కన్న పసునూరిని అవంతిక ఓదార్చడంతో ప్రారంభమవుతుంది. అతని దుఃఖం లోతును ఆమె అర్థం చేసుకోలేదని చెప్పడంతో హను రెడ్డితో తన ఫస్ట్ లవ్‌ని రివిల్ చేస్తోంది. “ఎవరి తుపాన్‌లు వారికి వుంటాయి లోపల. కొందరు బయట పడతారు, ఇంకొందరు ఎప్పటికీ పడరు’ ఈ డైలాగ్ క్యారెక్టర్స్ బ్యాక్ డ్రాప్‌ని ఎమోషనల్‌గా ప్రజెంట్ చేసింది. ఫణీంద్ర నర్సెట్టి రైటింగ్ కథనంలో పొయిటిక్ టచ్, రివర్స్ ఫ్లాష్‌బ్యాక్‌తో చేయడం టీజర్‌కు డెప్త్ యాడ్ చేసింది.



# ఏప్రిల్ 10న “జాట్”



బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ “జాట్” విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యాన ర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో సన్నీ డియోల్ ఇంటెన్స్ యాక్షన్-ప్యాక్డ్ అవతా ర్‌లో కనిపించారు. భుజంపై భారీ తుపాకీతో ఫెరోషియస్‌గా ముందుకు సాగుతున్నాడు. బ్యాక్ డ్రాప్‌లో హెలికా ప్టర్, కరెన్సీ నోట్లు గాలిలో ఎగురుతు న్నాయి. స్టైల్, స్వాగర్‌ను ప్రజెంట్ చేసిన సన్నీ డియోల్ లుక్ అదిరిపోయింది. ప్రపంచ వా ్యప్తంగా ప్రేక్షకులను ఆశ్చర్య పరిచిన రికార్డు స్థాయి టీజర్ విడుదల తర్వాత రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌తో ఫ్యాన్స్ లోసందడి నెలకొంది. పుష్ప 2తో పాటు ప్రపంచవ్యాప్తంగా 12,500 స్క్రీన్లలో ప్రదర్శించబడిన ఈ టీజర్, ఈ సంవత్స రంలో మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామా గా నిలిచే స్టేజ్‌ని సెట్ చేసింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయా మి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# గురువుని మెప్పించిన శిష్యుడు...?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 16వ చిత్రం బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా చిత్రం ఉండబోతుందని ప్రచారంలో ఉంది. రామ్ చరణ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. తాజాగా



ఈ రెండు షెడ్యూళ్ల రా పుటేజ్ ను బుచ్చిబాబు గురువు సుకుమార్ చూసి థ్రిల్ అయ్యారుట. రెండు షెడ్యూళ్లలో థ్రిల్లింగ్ అంశాలు ప్రేక్షకుల్ని ఎగ్జైట్ మెంట్ కు గురి చేసేలా ఉన్నాయని కితాబిచ్చారుట. బుచ్చిబాబు పనితనాన్ని ప్రశంసించారుట. రెండు షెడ్యూళ్లతోనే ఈ రేంజ్ లో మెప్పించాడంటే? బుచ్చిబాబు స్టోరీని ఎంత బలంగా రాసుకున్నాడో అద్దం పడుతుంది. ఈనెల 27 నుంచి మూడవ షెడ్యూల్ మొదలవుతుంది. ఈ షెడ్యూల్ హైదరాబాద్‌లో నే ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే సినిమాకి అవసరమైన సెట్స్ కొన్నింటిని రామోజీ ఫిలిం సిటీ సహా హైదరాబాద్ శివార్లలో నిర్మించారు. తదుపరి షెడ్యూల్ అక్కడే ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇందులో చరణ్ కి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. రెండు షెడ్యూళ్ల షూటింగ్ లో చరణ్ తో పాటు జాన్వీ కూడా పాల్గొంది. మరి మూడవ షెడ్యూల్ లో జాన్వీ భాగమవుతుందా? లేదా? అన్నది చూడాలి.

# అఖండ 2: తాండవం సంయుక్త ఆన్ బోర్డ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్ట్స్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. వెరీ ట్యాలెంటెడ్ సంయుక్త ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా ఎంపికయ్యారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న సంయుక్త కొన్ని హై-ప్రొఫైల్ ప్రాజెక్టులలో నటిస్తున్నారు. తన హీరోయిన్స్‌ని అద్భుతమైన పాత్రల్లో చూపించే బోయపాటి శ్రీను, సంయుక్తను చాలా క్రూషియల్ క్యారెక్టర్‌లో చూపించను న్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి.రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్.

# ‘గార్డ్ రివెంజ్ ఫర్ లవ్’ టీజర్

అను ప్రొడక్షన్స్ నుంచి ఫిబ్రవరిలో నెలలో ‘గార్డ్ రివెంజ్ ఫర్ లవ్’ అనే చిత్రం రానుంది. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా థ్రిల్లర్, హారర్ వంటి అంశాలతో రూపొందింది. విరాజ్ రెడ్డి చీలం ఈ మూవీలో హీరోగా నటించారు. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించగా.. జగ పెద్ది దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా, స్పైన్ చిల్లింగ్ అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది. ఇక తాజాగా రిలీజ్ చేసిన ఈ టీజర్‌లో.. సుశాంత్ పాత్రలో సెక్యూరిటీ గార్డుగా విరాజ్‌రెడ్డి కనిపిస్తున్నాడు. ల్యాబ్, అందు లోని దెయ్యం అంటూ ఇలా హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన టీజర్ అందరినీ భయ పెట్టేలా ఉంది. ఇక ఈ టీజర్‌లోని బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది.




# తండేల్ సాంగ్ హైలెస్సో హైలెస్సా



యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘తండేల్’. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ హైలెస్సో హైలెస్సాను విడుదల చేశారు. హైలెస్సో హైలెస్సా సాంగ్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్స్ షిప్‌ని, ఎదురు చూపులని, నాగచైతన్య, సాయిపల్లవి మధ్య ఉన్న అనురాగాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది వండర్ ఫుల్ మెలోడీస్ ని కంపోజ్ చేయడంలో మాస్టర్ అయిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్, హృదయాన్ని తాకే మరొక లవ్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. శ్రీమణి లిరిక్స్ విడదీయరాని ప్రేమని చాలా గొప్ప ప్రెజంట్ చేశాయి.

# ముగ్గురు పిల్లలతో హాయిగ ఉండాలి



శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలోకి వచ్చిన జాన్వీ కపూర్ తన టాలెంట్‌తో అగ్రనటిగా ఎదిగింది. పాన్ ఇండియా సినిమాలతో ఆమె ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్ అనే తేడా లేకుండా వరుసగా సినిమాలు చేస్తోంది. తారక్ తో ‘దేవర2’, రామ్ చరణ్ తో ‘ఆర్సీ 16’ సినిమాలు చేస్తోంది. తాజాగా బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తిరుపతిలో పెళ్లి చేసుకోవాలనేది తన కోరిక అని చెప్పింది. భర్త, ముగ్గురు పిల్లలతో తిరుమలలో హాయిగా గడపాలనుందని తెలిపింది. ప్రతిరోజు అరటి ఆకులో అన్నం తింటూ... గోవిందా గోవిందా అని స్మరించుకోవాలనుందని చెప్పింది. అలాగే మణిరత్నం సినిమాల సంగీతం వింటూ కూర్చోవాలని ఉందని తెలిపింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044